

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

భారతదేశం 2047 నాటికి ప్రపంచ నెంబర్ వన్ ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది. దీనిలో భాగంగానే ఇండియా, ఇండియన్స్, తెలుగూస్ అని విజన్ ను రూపొందించాం. కోవిడ్ తర్వాత ఎదురైన సవాళ్ళను అధిగమించడానికి నాలెడ్జ్, టెక్నాలజీ భాగస్వామ్యాన్ని పెంపొందించడం, పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించడానికి విజన్ 2047ను ప్రతిపాదించాం.

- నారా చంద్రబాబునాయుడు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

చంద్రబాబు ఆరోగ్యంపై జోక్యం చేసుకోండి: ఎంపీ కనకమేడల 3

కృష్ణా డెల్టా.. వైసీపీ పాలనలో ఎడారిని తలపిస్తోంది: అనగాని 5

ఇక ఒలింపిక్స్‌లో క్రికెట్ - లాస్‌ఏంజెల్ గేమ్స్ నుండి ప్రారంభం 18

# ప్రమాదంలో చంద్రబాబు ఆరోగ్యం

## ప్రాణహాని కుట్రపై ఆందోళన



- చంద్రబాబు వ్యక్తిగత డాక్టర్లను ఎందుకు సంప్రదించరు?
- వయసు, ఆరోగ్యం దృష్ట్యా కనీస వసతులు ఎందుకివ్వటంలేదు?
- స్టెరాయిడ్లు ఇవ్వటం వెనుక ఉన్న కుట్ర ఏమిటి?
- 5 కిలోల బరువు తగ్గటంతో తీవ్ర పరిణామాలపై ఆందోళన
- వెంటనే ఎయిమ్స్ కు తరలించాలని డిమాండ్
- రాజకీయ కక్షతో జగన్ రెడ్డి దుర్మార్గం
- చంద్రబాబుకు ఎట్టి హాని జరిగినా జగన్ దే బాధ్యత: అచ్చెన్నాయుడు

4

స్టెరాయిడ్ల ప్రయోగానికి కుట్రలు

## చంద్రబాబుకు ప్రాణహాని

లోకేష్ సంచలన ఆరోపణ



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబు అనారోగ్యంపై ఆయన తనయుడు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంచలన ఆరోపణలు చేశారు. చంద్రబాబుపై స్టెరాయిడ్లు ప్రయోగించేందుకు ప్రభుత్వం యత్నిస్తోందని నారా లోకేష్ ఆరోపించారు. ప్రభుత్వ వైద్యులు, జైలు యంత్రాంగం వాస్తవాలు దాస్తోందన్నారు. చంద్రబాబుకి ఏదైనా హాని జరిగితే, అందుకు సీఎం జగన్మోహన్ రెడ్డిదే బాధ్యత అన్నారు. చంద్రబాబు ప్రాణాల పట్ల దురుద్దేశంతో కుట్రలు పన్నుతున్నారని లోకేష్ ఆరోపించారు.

- మిగతా 2లో..

## నా భర్త ఆరోగ్యం ఆందోళనకరం

### చంద్రబాబు ఐదు కిలోల బరువు తగ్గారని భువనేశ్వరి ఆందోళన



అమరావతి: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యంపై ఆయన సతీమణి నారా భువనేశ్వరి ఆందోళన వ్యక్తం చేశారు. ఆయనకు సకాలంలో వైద్యం అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. చంద్రబాబు ఇప్పటికే ఐదు కిలోల బరువు తగ్గారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా ఆయన బరువు తగ్గితే అది కిడ్నీలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంకులు అపరిశుభ్రంగా ఉండడంతో చంద్రబాబు ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, ఈ భయంకరమైన పరిస్థితులు తన భర్త జీవితానికి తక్షణ ముప్పు సృష్టించేలా ఉన్నాయని భువనేశ్వరి ఎక్స్ ద్వారా ఆందోళన వ్యక్తం చేశారు.

జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే

## జగన్‌దే బాధ్యత:

### యనమల

- చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్ట్ ఇస్తారని నిలదీత
- డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎందుకు బయటపెట్టడం లేదు?
- చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను పరీక్షలకు అనుమతించాలి
- చంద్రబాబుకు వచ్చిన సమస్యలతో లివర్, హార్ట్ పైనా ప్రభావం పడే ప్రమాదం

5

ఫైబర్ నెట్ కేసులో

## చంద్రబాబుకు కొంత ఊరట

- 18 వరకు అరెస్టు చేయబోమన్న సీఐడీ
- ముందస్తు బెయిల్‌పై సుప్రీం కోర్టులో విచారణ 17కి వాయిదా
- 16న చంద్రబాబును ఏసీబీ కోర్టుకు తేనవసరంలేదు

2

అంగళ్లు కేసులో చంద్రబాబుకు

## ముందస్తు బెయిల్

3

చంద్రబాబుకు స్కిల్ డబ్బులు చేరినట్లు

## ఆధారాలేమిటి?

### సుప్రీం ధర్మాసనం సూటి ప్రశ్న

- ఇది తమ ఆరోపణ మాత్రమే అన్న సీఐడీ న్యాయవాది
- చంద్రబాబుకు 17ఏ వర్తింపుపై ముకుల్ రోహత్గీ వితండవాదం
- గతంలో చెప్పిందే మళ్లీ చెప్పిన రోహత్గీ
- విచారణ 17కు వాయిదా

2

లోపలి పేజీల్లో..

ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత కేంద్రానిదే: అశోక్ గజపతి 6

చంద్రబాబు ఆరోగ్యంతో జగన్‌రెడ్డి చెలగాటం: బాలకృష్ణ 5

చంద్రబాబు ప్రాణాలకు ముప్పు వాటిల్లితే జగన్ దే బాధ్యత: కంభంపాటి 5

చైతన్యరథం

## ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబుకు కొంత ఊరట

- 18 వరకు అరెస్టు చేయబోమన్న సీఐడీ
- ముందస్తు బెయిల్‌పై సుప్రీం కోర్టులో విచారణ 17కి వాయిదా
- 6న చంద్రబాబును ఏసీబీ కోర్టుకు తేనవసరంలేదు

ఫైబర్ నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు సుప్రీం కోర్టు కొంత ఊరట కల్పించింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన దాఖలు చేసుకున్న స్పెషల్ లీవ్ పిటీషన్ పై శుక్రవారం విచారణ చేపట్టిన కోర్టు ఈ అంశంపై వచ్చే మంగళవారం (17వ తేదీ) మరలా వాదనలు వింటామని తెలిపింది. దీని పర్యవసానంగా.. ఏసీబీ కోర్టు అదేశాల ప్రకారం చంద్రబాబును కోర్టులో 16న హాజరు పరచాల్సిన అవసరం తప్పింది.

విచారణ సందర్భంగా.. చంద్రబాబు తరపు సీనియర్ న్యాయవాది సిద్దార్ధ లూథ్రా వరుస కేసులతో చంద్రబాబును వేధిస్తున్నారని, ఈ కేసులో ఆరుగురు నిందితులు ఇప్పటికే రెగ్యులర్, ముందస్తు బెయిళ్లపై స్వేచ్ఛగా ఉన్నారని, అలాంటి పరిస్థితుల్లో చంద్రబాబును కస్టడీలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని గట్టిగా వాదించారు. ఈ కేసులో కూడా చంద్రబాబుకు అవినీతి నిరోధక సవరణ చట్టం సెక్షన్ 17ఏ కింద రక్షణ లభిస్తుందని, 17ఏ అంశం సుప్రీం కోర్టు పరిశీలనలో ఉందని, కనుక చంద్రబాబుకి ముందస్తు బెయిలు ఇవ్వాలని లూథ్రా వాదించారు. సీఐడీ న్యాయవాది ముకుల్ రోహత్గీ ముందస్తు బెయిలు ఇవ్వటాన్ని వ్యతిరేకించారు.

ఫైబర్ గ్రిడ్ ప్రాజెక్టుకు సంబంధించి సీఐడీ 9.12.2021న ఎఫ్ఐఆర్ నమోదు చేసిందని, ఇప్పటిదాకా చంద్రబాబుకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని, ఎఫ్ఐఆర్ లో ఆయన పేరు కూడా ప్రస్తావించలేదని లూథ్రా కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఏసీబీ కోర్టు అదేశాల ప్రకారం.. 16న చంద్రబాబును న్యాయమూర్తి ముందు హాజరుపరచి అరెస్టు చేసే అవకాశం ఉందని.. అదే జరిగితే తాము దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటీషన్ నిరర్థకమౌతుందని లూథ్రా వాదించారు.

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో 17ఏ అంశంపై సుప్రీం కోర్టు విచారణ 17కి వాయిదా పడినందున 18 వరకు చంద్రబాబును సీఐడీ అరెస్టు చేయబోదని రోహత్గీ ధర్మాసనానికి తెలిపారు.

### 18కి వాయిదా వెయ్యండి: ఏసీబీ కోర్టులో సీఐడీ మెమో

ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటీషన్‌పై ఈ నెల 17వ తేదీన సుప్రీంకోర్టులో వాదనలు ఉన్నందున పీటీ వారెంట్‌పై విచారణను 18వ తేదీకి వాయిదా వేసుకుంటున్నట్లు సీఐడీ తరుపు న్యాయవాదులు ఏసీబీ కోర్టులో శుక్రవారం మెమో దాఖలు చేశారు. దీంతో ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఆ కేసును 18వ తేదీకి వాయిదా వేశారు. సుప్రీంకోర్టు ఇచ్చే తీర్పును బట్టి ఏసీబీ కోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## చంద్రబాబుకు స్కిల్ డబ్బులు చేరినట్లు ఆధారాలేమిటి?

### సుప్రీం ధర్మాసనం సూటి ప్రశ్న

- ఇది తమ ఆరోపణ మాత్రమే అన్న సీఐడీ న్యాయవాది
- చంద్రబాబుకు 17ఏ వర్తింపుపై ముకుల్ రోహత్గీ వితండవాదం
- గతంలో చెప్పిందే మళ్లీ చెప్పిన రోహత్గీ
- విచారణ 17కు వాయిదా



తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ నిర్బంధానికి గురైన స్కిల్ డెవలప్ మెంట్ కేసులో శుక్రవారం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగింది. ఈ కేసును సంబంధించి చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటీషన్‌పై తదుపరి విచారణను సుప్రీం కోర్టు ద్విసభ్య ధర్మాసనం వచ్చే మంగళవారం (17వ తేదీ) మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేసింది. ఈ కేసులో రాష్ట్ర సీఐడీ తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ తన వాదనలు వినిపించారు. తరువాత ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు తరపున దాఖలైన ముందస్తు బెయిల్ పిటీషన్ పై విచారణ జరిగింది.

తమ వాదనలు వినిపిస్తూ ముకుల్ రోహిత్గీ స్కిల్ డెవలప్ మెంట్ కేసు చాలా తీవ్రమైనదని.. దీనికి ప్రధాన సూత్రధారి అయిన అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పలు షెల్ కంపెనీల ద్వారా భారీ ఎత్తున చెల్లింపులు జరిగాయని వ్యాఖ్యానించగా.. అందుకు ఆధారాలేమిటని న్యాయమూర్తులు అనిరుద్ధ బోస్, బేలా త్రివేది ప్రశ్నించారు. ఈ ప్రశ్నతో కొంచెం తడబాటుకు గురైన సీఐడీ న్యాయవాది రోహత్గీ ఇది తమ ఆరోపణ మాత్రమేనని చెప్పారు.

### చెప్పిందే చెప్పిన రోహత్గీ

స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అవినీతి నిరోధక సవరణ చట్టం, 2018లో పొందుపరచబడిన సెక్షన్ 17ఏ కింద చంద్రబాబుకు రక్షణ లభించే అంశంపైనే రోహత్గీ తమ వాదనలు వినిపిస్తూ గతంలో చెప్పినవాటినే పునరుద్ఘాటించారు. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన కొన్ని తీర్పులను ఉదహరిస్తూ.. 17ఏ రాకముందు జరిగిన నేరాలకు సంబంధించి ఈ సెక్షన్ కింద నిందితులకు ఎలాంటి రక్షణ లభించదని, నేరపూరిత చర్యలు అధికార బాధ్యతల నిర్వహణకు ఎటువంటి సంబంధం లేనప్పుడు కూడా ఈ సెక్షన్ అన్వయించదని, ఇది అన్ని నేరాలకు సంబంధించి రక్షణ కల్పించే గొడుగు లాంటిది కాదని తిరిగి వివరించారు. అటువంటి ఏదైనా అంశాలలో స్పష్టత లేనప్పుడు కోర్టులు అవినీతిని నిరోధించే దిశలోనే నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని కూడా రోహత్గీ వాదించారు.

### వితండవాదం

విచారణ సందర్భంగా సీఐడీ న్యాయవాది ముకుల్ రోహిత్గీ లేవనెత్తిన ఒక ప్రశ్న చర్చనీయాంశమైంది. స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు, దానికి సంబంధించిన ఇతర అంశాలలో తన ప్రమేయం ఏమాత్రం లేదని చంద్రబాబు తరపున దాఖలైన పిటిషన్ లో పేర్కొన్నారని.. తానేమీ చేయనప్పుడు 17ఏ రక్షణ ఎలా అడుగుతారని రోహత్గీ ప్రశ్నించటంపై విస్మయం వ్యక్తమౌతోంది. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టు అమలు విషయంలో తన పాత్ర ఏమీ లేకపోయినా అక్రమంగా సీఐడీ కేసు పెట్టి వేధిస్తోందని వివరించటానికి చంద్రబాబు ఇచ్చిన వివరణ పై అలాంటి ప్రశ్నలు లేవనెత్తటం పూర్తిగా అనుచితమని పలువురు న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

17ఏ వర్తింపుకు నేర విచారణ ప్రారంభమైన సమయం ప్రధానం కనుక.. 2018 జులైలో 17ఏ చట్టంలోకి రావటానికి ముందే స్కిల్ డెవలప్ మెంట్ కేసులో విచారణ ప్రారంభమైనట్లు ధర్మాసనాన్ని నమ్మించటానికి సీఐడీ న్యాయవాది ముకుల్ రోహత్గీ ప్రయత్నించారు. ఇందుకు మద్దతుగా జూన్ 2018లో జీఎస్టీ పన్నుల ఎగవేతకు సంబంధించి ఆ శాఖ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖ, సీబీఐ రాసిన మరో లేఖను ఆయన ఉదహరించారు. ఈ తరుణంలో.. ఆ విచారణల్లో ఏమి తేలిందని ధర్మాసనం ప్రశ్నించగా సీఐడీ న్యాయవాది జవాబివ్వలేదు. ఈ లేఖలు స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుకు వివిధ పరికరాలు సరఫరా చేసిన కొన్ని కంపెనీల పన్ను ఎగవేతకు సంబంధించినవని, అప్పటి రాష్ట్ర ప్రభుత్వానికి దీనితో ఎటువంటి సంబంధం లేదని గత విచారణ సందర్భంగా చంద్రబాబు తరపు న్యాయవాదులు స్పష్టం చేశారు.

అవినీతి నిరోధక సవరణ చట్టం సెక్షన్ 17ఏ మేరకు ఒక పబ్లిక్ సర్వెంట్ తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి విచారణ చేపట్టే ముందు వారిని నియమించే అధికారం ఉన్నవారినుంచి అనుమతి పొందాల్సి వుంటుంది. కక్షపూరిత కేసుల నుండి ప్రజా ప్రయోజనాల కోసం బాధ్యతతో, కొంత ధైర్యంతో నిర్ణయాలు తీసుకున్నవారిని రక్షించటం కోసం ఈ సెక్షన్ ను పొందుపరిచారు. ఈ మేరకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్కిల్ డెవలప్ మెంట్ కేసులో రాష్ట్ర గవర్నర్ అనుమతి తీసుకోనందున కేసును కొట్టేయాలంటూ చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించటంతో ఆయన సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# స్టెరాయిడ్ల ప్రయోగానికి కుట్రలు

## చంద్రబాబుకు ప్రాణహాని ◆ లోకేష్ సంచలన ఆరోపణ

జైల్లో ఆయనకు తగిన భద్రత లేనందున ఆయన ఎంతో ప్రమాదంలో ఉన్నారన్నారు. దోమలు, కలుషిత నీరు, బరువు తగ్గడం, ఇన్‌ఫెక్షన్‌లు, అలర్జీలు ఉన్నా సకాలంలో వైద్య సహాయాన్ని అందించట్లేదన్నారు. చంద్రబాబు భయంకరమైన పరిస్థితులు ఎదుర్కొంటున్నారని ఎక్స్‌లో నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

అక్రమ కేసులో రాజమహేంద్రవరం జైల్లో కస్టడీలో ఉన్న చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మరో ప్రకటనలో లోకేష్ పేర్కొన్నారు. ఆయనకు ప్రాణహాని తలెత్తే పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. చంద్రబాబు నాయుడు ప్రాణానికి ఎవ్వరూ కాదనలేని, తక్షణ హాని పొంచి వుంది. ఉద్దేశపూర్వకంగా ఆయన ఆరోగ్యాన్ని దెబ్బతీశారు. ఆయన భద్రత నిస్సందేహంగా ప్రమాదంలో ఉందని లోకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు భద్రత గురించి టీడీపీ మొదటి నుండి ఆందోళన వెలిబుచ్చుతూనే ఉంది. ప్రజా సమస్యలపై గళమెత్తుతున్న చంద్రబాబును నిలువరించేందుకే ఆయనపై తప్పుడు కేసులు బనాయించి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపారు.

ఇటీవల జైలు నుండి వచ్చిన చంద్రబాబు ఆరోగ్య సమాచారాన్ని గమనిస్తే ఆయన ప్రాణాలకు హాని కల్గించేందుకు సీఎం జగన్‌రెడ్డి ఏవిధంగా కుట్ర పన్నాడో అర్థమవుతోంది. మాజీ సీఎం చంద్రబాబుకు చేసిన వైద్య పరీక్షల్లో ఐదు కిలోల బరువు తగ్గినట్లు తేలింది. మరో రెండు కిలోల బరువు తగ్గితే ఆయన కిడ్నీలకే ప్రమాదమని వైద్యులు చెబుతున్నారు. కాగా డాక్టర్లు ఆయనకు స్టెరాయిడ్లు ఇవ్వడానికి ప్రయత్నించగా అవి తన ఆరోగ్యంపై వ్యతిరేక ప్రభావాన్ని చూపుతాయనే కారణంతో చంద్రబాబు వాటిని తీసుకునేందుకు నిరాకరించారు.

ఆయన ఇతర ఆరోగ్య సమస్యలతోపాటు స్కిన్ ఎలర్జీతో కూడా బాధపడుతున్నారు. ఆయనకు ప్రత్యేకమైన వైద్య పర్యవేక్షణ అవసరం. కానీ అధికారులు మాత్రం తగినంత సీరియస్‌గా స్పందించడం లేదు. అంతకుముంచి చంద్రబాబు ఉంటున్న సెల్‌లో తగినంత శుభ్రతను జైలు అధికారులు పాటించడం లేదు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్‌లను సరైన విధంగా శుభ్రం చేయడం లేదు. ఇది చాలా సమస్యాత్మకంగా ఉంది. గతంలో ఆయన కుటుంబసభ్యులు, టీడీపీ నేతలు ఆయనకు విపరీతంగా దోమలు కుడుతున్న విషయాన్ని వెల్లడించగా అలాంటిదేమీ లేదు అన్ని చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెప్పారు. కానీ ప్రస్తుత చంద్రబాబు పరిస్థితిని గమనిస్తే అధికారులు ఆయనకు



సరైన విధంగా చూసుకోవడం లేదని అర్థమవుతోంది.

చంద్రబాబు వయస్సును కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఆయనకు కనీస సౌకర్యాలు కల్పించకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వం ఆయన్ను అన్ని రకాలుగా వేధిస్తోంది. జైల్లోని చంద్రబాబు పరిస్థితి తెలుసుకున్న కేంద్ర హోంశాఖా మంత్రి అమిత్ షా కూడా చంద్రబాబు ఆరోగ్యంపై ఆరా తీశారు. చంద్రబాబు అరెస్ట్ జగన్‌రెడ్డి రాజకీయ ప్రతీకార చర్యల్లో భాగమేనని, అయితే ఆ నిందను కేంద్ర ప్రభుత్వంపైకి నెట్టాలని ప్రయత్నిస్తున్నాడని అమిత్ షా అభిప్రాయపడ్డారు. చంద్రబాబు ఆరోగ్య సమాచారం బయటకు రావడంతో జగన్ రెడ్డి అసలు కుట్ర అందరికీ అర్థమైపోయింది.

ఈ పరిస్థితుల నేపథ్యంలో అందరి మెదళ్లలో ఈ క్రింది ప్రశ్నలు మెదులుతున్నాయి.

1. ఎన్ఎస్‌జీ రక్షణలో ఉన్న, ప్రజలకు సేవ చేయడం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఒక మాజీ సీఎం ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసేందుకు ఒక కమిటీని ఎందుకు వేయలేదు?
2. చంద్రబాబు నాయుడు వ్యక్తిగత డాక్టర్లను ఎందుకు సంప్రదించలేదు?
3. ఆయన ఆరోగ్య స్థితిపై కచ్చితమైన నివేదికను ఇచ్చే పరిస్థితి డాక్టర్లకు ఎందుకు కల్పించలేదు? ఇది రాజకీక కక్ష సాధింపు కాకపోతే జైల్లో ఇటువంటి పరిస్థితుల్లో ఎందుకున్నాయి అనే ప్రశ్నలు ప్రజలను తొలిచివేస్తున్నాయని నారా లోకేష్ పేర్కొన్నారు.

## నియంతృత్వంలో నిర్దోషి అని నిరూపించుకునే వరకు మీరు దోషులే!

### ఏపీలో పాలనపై లోకేశ్ పరోక్ష విమర్శలు

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి పాలనపై టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ప్రముఖ దర్శకుడు, రచయిత దేవ కట్టా చేసిన ఓ ట్వీట్‌ను రీట్వీట్ చేశారు. ప్రజాస్వామ్యంలో నేరం రుజువయ్యేవరకు దోషి కాదని, కానీ నియంతృత్వంలో మాత్రం నిర్దోషి అని నిరూపించుకునే వరకు మీరు దోషి అని దేవ కట్టా చేసిన ట్వీట్‌ను రీట్వీట్ చేశారు.
ప్రజాస్వామ్యం: నేరం రుజువయ్యే వరకు మీరు దోషి కాదు!
నియంతృత్వం: నిర్దోషి అని నిరూపించబడే వరకు మీరు దోషులే!!

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబును సీఐడీ గత నెల 9న అక్రమంగా అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటినుండి 35 రోజులకు పైగా ఆయన రాజమండ్రి కేంద్రకారాగారంలో ఉంటున్న విషయం తెలిసిందే.

### జగన్ ఏలుబడిలో మరో ఆఫ్ఘనిస్తాన్‌లా ఏపీ: లోకేష్

వైసీపీ ఏలుబడిలో ఆంధ్రప్రదేశ్ మరో ఆఫ్ఘనిస్తాన్‌లా మారిందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ విమర్శించారు. చిత్తూరు జిల్లా నగరిలో నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గాలి భానుప్రకాష్‌పై పట్టపగలు జరిగిన దాడేఇందుకు నిదర్శనమన్నారు. నగరి ఏరియా ఆసుపత్రివద్ద గాలి భానుప్రకాష్ కారుపై వైసీపీ గూండాల దాడిని తీవ్రంగా ఖండించారు. అన్నదానం కార్యక్రమానికి వెళుతుంటే అడ్డుకొని మరీ వైసీపీ రాక్షసులు దాడి చేశారు. జగన్‌రెడ్డి అరాచకపాలనకి రోజులు దగ్గరపడ్డాయని లోకేష్ హెచ్చరించారు.

## గుండె తరుక్కుపోతోంది: బ్రాహ్మణి



అమరావతి: తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యం పట్ల, ఆయన కోడలు నారా బ్రాహ్మణి ఆందోళన వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ, రాజమండ్రి జైలులో ఉన్న చంద్రబాబు నాయుడు డీహైడ్రేషన్‌తో బాధపడుతుండడం తెలిసిందే. ఈ క్రమంలో చంద్రబాబు ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, నారా బ్రాహ్మణి నేడు ఎక్స్‌లో ఓ పోస్ట్ పెట్టారు. గుండె తరుక్కుపోతోంది. నారా చంద్రబాబు నాయుడు ప్రస్తుతం తగిన సదుపాయాల్లేని, అపరిశుభ్ర కారా గార పరిస్థితుల మధ్య నిర్బంధంలో ఉన్నారు. అది ఆయన ఆరోగ్యానికి ఆందోళనకర ముప్పు తెస్తోంది. వైద్య నిపుణులు ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళనలు వ్యక్తం చేసినందున అత్యవసర వైద్య పర్యవేక్షణ అవసరం ఏర్పడింది. సకాలంలో వైద్య సంరక్షణ అందించడం లేదు. ఆయన 5 కిలోల మేర బరువు తగ్గారు. మరింత బరువు తగ్గితే అది కిడ్నీలపై ప్రభావం చూపిస్తుంది. ఆయన ఆరోగ్యం గురించి మేము ఎంతో ఆందోళన చెందుతున్నాం అని బ్రాహ్మణి తన పోస్ట్‌లో పేర్కొన్నారు.

# అంగళ్లు కేసులో చంద్రబాబుకు ముందస్తు బెయిల్



అమరావతి: అంగళ్లు ఘటనలో అన్నమయ్య జిల్లా ముదివేడు పోలీసులు తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ టీడీపీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వెలువరించింది. ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు ఇచ్చింది. రూ. లక్ష పూచీకత్తు సమర్పించాలని కోర్టు పేర్కొంది. సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లిన సందర్భంగా గత ఆగస్టు 4వ తేదీన అన్నమయ్య జిల్లా అంగళ్లు కూడలి వద్ద చోటు చేసుకున్న ఘటనలో టీడీపీ నేతలతోపాటు ఆ పార్టీ అధినేత చంద్రబాబుపై పోలీసులు ఈ ఏడాది ఆగస్టు 8న కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం చంద్రబాబు హైకోర్టును ఆశ్రయించారు. గురువారం జరిగిన విచారణలో పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు వాదనలు వినిపిస్తూ... అధికార పార్టీకి చెందిన

వారే చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లు విసిరారని తెలిపారు. వ్యక్తిగత భద్రతాసిబ్బంది చంద్రబాబుకు రక్షణగా నిలిచిందని వివరించారు. అందుకు సంబంధించిన వీడియోలను కోర్టుకు అందజేశారు.

వైకాపాకు చెందిన వారు దాడులకు పాల్పడి నాలుగు రోజుల ఆలస్యంగా తప్పుడు ఫిర్యాదు చేశారన్నారు. జాప్యానికి కారణాలు చెప్పలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శనకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతి తీసుకున్న తర్వాతే ర్యాలీ నిర్వహించారన్నారు. ర్యాలీలో అలజడులు సృష్టించాలని ముందస్తు ప్రణాళికతో రాళ్లురువ్వారన్నారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్న పలువురికి హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసిందని గుర్తుచేశారు. సుప్రీంకోర్టు సైతం ఆ ఉత్తర్వులను సమర్థించిందన్నారు. పిటిషనర్‌కు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.

పోలీసుల తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. పిటిషనర్ ప్రోద్బలంతో దాడి ఘటన చోటు చేసుకుందన్నారు. పిటిషనర్, ఆయన అనుచరులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతంగా వ్యవహరించి ఉండాల్సిందన్నారు. పిటిషనర్ చెప్పాకే దాడులకు దిగారని... పోలీసులకు గాయాలు అయ్యాయన్నారు. రాజకీయ ప్రతీకారంతో కేసు పెట్టామనడంలో వాస్తవం లేదన్నారు. బెయిల్ పిటిషన్ కొట్టేయాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు తీర్పును రిజర్వ్ చేసి... శుక్రవారం వెలువరించింది.

# చంద్రబాబు ఆరోగ్యంపై జోక్యం చేసుకోండి

### - ప్రధాని మోదీకి ఎంపీ కనకమేడల లేఖ

న్యూఢిల్లీ: టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రధాని నరేంద్రమోదీకి ఆ పార్టీ ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ లేఖ రాశారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యంపై నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఈ లేఖ రాస్తున్నట్లు కనకమేడల పేర్కొన్నారు. చర్మ సంబంధిత అలర్జీలతో చంద్రబాబు బాధపడుతున్నారని నివేదికలు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ ప్రతీకార చర్యలు, రిమాండ్‌లో ఉన్న చంద్రబాబు పట్ల వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతినే విధంగా జైలు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. ఆయన ఇప్పటికే 5 కిలోల బరువు తగ్గినట్లు తెలిసింది. గణనీయంగా బరువు తగ్గినట్లు రిపోర్టుల ద్వారా తెలుస్తోంది. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ఆయన కిడ్నీలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడేందుకు అవకాశం ఉంది. ప్రభుత్వం చంద్రబాబుకు స్టెరాయిడ్లు ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఇలాంటి చర్యల వెనుక ప్రభుత్వ ఆలోచనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటివరకు వచ్చిన నివేదికల ప్రకారం... చంద్రబాబుకు తక్షణమే వైద్య సహాయం అవసరం అని సూచిస్తున్నాయి. ఈ విషయంలో వెంటనే జోక్యం చేసుకుని చంద్రబాబుకు మెరుగైన వైద్య సేవలు అందే



విధంగా చర్యలు తీసుకోవాలి అని ప్రధానికి రాసిన లేఖలో కనకమేడల పేర్కొన్నారు.

### లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్‌కు హైకోర్టులో ఊరట

#### స్కిల్ కేసులో నిందితుడిగా చేర్చలేదన్న సీఐడీ

అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సన్నిహితుడు కిలారు రాజేష్‌కు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ఆయనను నిందితుడిగా చేర్చలేదని సీఐడీ అధికారులు హై కోర్టుకు తెలిపారు. కిలారు రాజేష్ ద్వారా లోకేష్‌కు స్కిల్ కేసులో డబ్బులు అందాయని సీఐడీ అధికారులు ఇంతకుముందే పేర్కొన్నారు. ఈ నెల 16వ తేదీ తమ ఎదుట హాజరు కావాలని 160 సీఆర్‌పీసీ కింద సీఐడీ అధికారులు నోటీసులు పంపించారు. ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ హైకోర్టులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కిలారు రాజేష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం హైకోర్టు విచారణ చేపట్టింది. కిలారు రాజేష్‌ను ఇప్పటివరకూ స్కిల్ కేసులో నిందితుడిగా చేర్చలేదని సీఐడీ అధికారులు తెలిపారు. ఒకవేళ చేరిస్తే ఆయనకు సీఆర్‌పీసీలోని 41ఏ కింద నోటీసులు ఇస్తామని సీఐడీ తరపు న్యాయవాది పేర్కొన్నారు. దీంతో హైకోర్టు కేసును డిస్పోజ్ చేసింది.

### చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తరలించండి

### గవర్నర్‌కు రఘురామ లేఖ



న్యూఢిల్లీ: టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ప్రాణాలకు ముప్పు ఉందని గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకృష్ణరాజు లేఖ రాశారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టైన చంద్రబాబు రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నారు. ఈ జైల్లో ఆయన ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన కుటుంబ సభ్యులు, టీడీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ఎంపీ రఘురామ గవర్నర్‌కు లేఖ రాశారు. మెరుగైన వైద్యం కోసం చంద్రబాబును వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు ఆరోగ్యంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు. డీహైడ్రేషన్, అలర్జీ సమస్యలతో చంద్రబాబు బాధపడుతున్నట్లు చెప్పారు. చంద్రబాబు ఇప్పటికే ఐదు కిలోల బరువు తగ్గారని తెలిసిందని, ఆయన బరువు మరింతగా తగ్గితే కిడ్నీలు దెబ్బతినే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.









చైతన్యరథం

# ప్రమాదంలో చంద్రబాబు ఆరోగ్యం

## ప్రాణహాని కుట్రపై ఆందోళన



గత 36 రోజులుగా వయసు, ఆరోగ్యం దృష్ట్యా అవసరమైన కనీస సౌకర్యాలు కూడా లేకుండా రాజ మండ్రి సెంట్రల్ జైల్లో గడుపుతున్న తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఆరోగ్యం క్షీణించడంపై సర్వత్రా అందోళన వ్యక్త మౌతోంది. అయన ప్రాణహానికి కూడా కుట్ర జరుగుతున్నట్లు అను మానాలు వ్యక్తమౌతున్నాయి. చంద్రబాబు డీహైడ్రేషన్‌కు గురవ టం, స్కిన్ ఎలర్జీ సమస్యలు ఎదుర్కొంటున్నట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన ఆరోగ్యం, ప్రాణహాని పట్ల తెలుగుదేశం, కుటుంబ సభ్యులు నిన్న తీవ్రఅందోళన వ్యక్తం చేశారు.

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు అధ్వర్యం లో పార్టీ అగ్ర నాయకులు శుక్రవారం తెదేపా కేంద్ర కార్యాల యంలో అత్యవసరంగా సమావేశమై పరి స్థితిని సమీక్షించారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి కూడా తీవ్ర అందోళన వెలిబుచ్చారు.

చంద్రబాబు వయసు, పలు సంవత్సరాలుగా ఉన్న ఆరోగ్య సమస్యలు, ఆయన ఆహార పరిమితులు, రాష్ట్రంలో నెలకొన్న వేడి వాతావరణం దృష్ట్యా కనీస వసతులు కల్పించకపోవటంపై మొదటి నుంచి తాము ఆందోళన వెలుబుచ్చినా జగన్ రెడ్డి ప్రభుత్వం, జైళ్ల శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం వలన ఆయన ఆరోగ్యం క్రమేణ క్షీణించి ఆందోళనకర పరిస్థితికి చేరిం దని పార్టీ నేతలు, కుటుంబ సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

చర్మ సంబంధ సమస్యలున్న చంద్రబాబుకు కనీసం స్నానానికి వేడి నీళ్లు కూడా సరఫరా చేయకపోవటం, ఏసీ ఏర్పాటు చేయక పోవటం, అపరిశుభ్రమైన త్రాగు నీరు అందించటం, వ్యక్తి గత డాక్టర్లను సంప్రదించ కుండా ఎలర్జీ సమస్యకు స్టెరా యిడ్లతో కూడిన మందులు ఇవ్వటం, డాక్టర్లతో కాకుండా జైలు అధికా రులతో హెల్త్ బులిటెన్ విడుదల చేయటం, ఒత్తిడి చేసి ప్రభు త్వ డాక్టర్ల చేత తప్పుడు మెడికల్ రిపోర్టులు ఇప్పిం చటం వంటి చర్యల ద్వారా.. చంద్రబాబు అరోగ్యాన్ని దెబ్బతీయటంతోపాటు, ప్రాణహానికి కూడా ప్రయత్నా లు జరుగుతున్నట్లు అనుమానం వస్తోందని తెదేపా నాయకులు ఆందోళన వెలిబుచ్చారు. ఒక్క నెలలోనే చంద్రబాబు 5కిలోల బరువు తగ్గటం, దాని పర్యావస నాలపై సర్వత్రా ఆందోళన నెలకొంది.

### చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్ దే పూర్తి బాధ్యత : అచ్చెన్నాయుడు

చంద్రబాబు ఆరోగ్యంపై అత్యవసర సమావేశంలో అగ్ర నాయకులతో సమీక్షించిన తరువాత పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పాత్రికేయులతో మాట్లాడుతూ.. తమ నాయకుడికి ఎలాంటి హాని జరిగి నా పూర్తి బాధ్యత ముఖ్యమంత్రి జగన్ రెడ్డే వహించాల్సి వస్తుందని.. కర్త, కర్మ, క్రియ అన్నీ అయనే అవుతాడని ధ్వజమెత్తారు. చంద్రబాబు ఆరోగ్యం, జైల్లో ఆయనకు ఇవ్వాల్సిన సౌకర్యాల పట్ల మొదటి నుంచి తమ ఆందోళనను, హెచ్చరికలను జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన కారణంగానే చంద్రబాబు ఆరోగ్యం విషమించిం దని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.ఎటువంటి మచ్చ లేకుండా 45 ఏళ్లుగా ప్రజా శ్రేయస్సు కోసం నిరంత రం శ్రమించిన చంద్రబాబునాయుడు 73ఏళ్ల వయసు లో కూడా యువకుడిలాగ ప్రజా సేవ చేయటానికి ఆయన ఆహార నియమాలు, క్రమశిక్షణే ప్రధాన కారణ మని ఆయన అన్నారు.

తనకు అందిన సమాచారం మేరకు.. చంద్రబాబు జైల్లో ఉన్న ఈ నెల రోజుల్లో 5 కిలోల బరువు తగ్గారని, డీహైడ్రేషన్ కు గురయ్యారని.. ఈ రెండింటి ప్రభావం అన్ని అవయవాలపై తీవ్రంగా పడుతుందని,ఇది చాలా ఆందోళనకర పరిస్థితి అని, చంద్రబాబు ప్రాణ హానికి కూడా కుట్ర జరుగుతోందని అనుమానించాల్సి వస్తోం దని అచ్చెన్నాయుడు అన్నారు. దీర్ఘకాలిక అరోగ్య సమ స్యలున్న చంద్రబాబు ఆరోగ్య విషయంలో ఆయన వ్యక్తిగత డాక్టర్లతో సంప్రదించకపోవటం పట్ల అయన తీవ్రంగా స్పందించారు. ప్రభుత్వ డాక్టర్లపై తాము నమ్మకం కోల్పోయామని.. చంద్రబాబు ప్రస్తుత ఆరోగ్యం, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అయనను మంగళగిరిలోని ఆల్ ఇండియా ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు. న్యాయస్థానాలు కూడా చంద్రబాబు పరిస్థితిని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

### చంద్రబాబుకు భద్రత లేదు : పంచుమర్తి అనురాధ



రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించబడిన చంద్రబాబుకు ఆరోగ్య భద్రత, ప్రాణ రక్షణ రెండూ కరువయ్యాయని శాసనమండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డీహైడ్రేషన్ చాలా తీవ్రమైన సమస్య అని.. దీని ప్రభావం అన్ని శరీర అవయవాలపై పడుతుందని తాము అందోళన చెందుతున్నామంటూ చంద్రబాబుకు హానికరమైన స్టెరాయిడ్స్ ఇవ్వటం పట్ల తీవ్ర అగ్రహాన్ని వెలిబుచ్చారు.

పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నిర్వహించిన అత్యవసర సమీక్షా సమావేశంలో కళా వెంకట్రావు, వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు, దేవినేని ఉమామహేశ్వరరావు, నక్కా అనందబాబు, అలపాటి రాజా, పంచుమర్తి అనురాధ, అశోక్ బాబు, బుద్ధా వెంకన్న, పిల్లి మాణిక్యాలరావు, మర్రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోవెలమూడి రవీంద్ర, ఇతరులు పాల్గొన్నారు.

### రాజకీయ కక్షతోనే చంద్రబాబు ఆరోగ్యం నిర్లక్ష్యం : బొండా ఉమామహేశ్వరరావు



జగన్‌రెడ్డి రాక్షసత్వం, నిర్లక్ష్యాలతోటే చంద్రబాబు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అగ్రహం వ్యక్తం చేశారు. కూర్చోవటానికి సరైన కుర్చీ, టేబుల్, వేడిని తట్టుకోవటానికి ఏసీ సౌకర్యం కల్పించకపోవటం వల్లనే చంద్రబాబు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అయన అన్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆదేశాలతో చంద్రబాబు ఆరోగ్యంపై తప్పుడు బులిటెన్ లు విడుదల చేస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. తమ నాయకుడిని వెంటనే ఎయిమ్స్ కు తరలించాలని బొండా డిమాండ్ చేశారు.

### జాతీయ సంపదైన చంద్రబాబును కాపాడే బాధ్యత జగన్, మోదీలది: వర్ల రామయ్య



రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎన్ఎస్ జీ రక్షణ కల్పించినప్పుడు.. చంద్రబాబు ఒక జాతీయ సంపద కనుక అలాంటి పటిష్టమైన రక్షణ కల్పిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని.. అటువంటి నాయకుడిని కాపాడాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలపైన ఉందని వర్ల రామయ్య స్పష్టం చేశారు.

### చంద్రబాబుకి ప్రాణ హాని తలపెట్టారు : నక్కా ఆనందబాబు



చంద్రబాబుని రాజమండ్రి సెంట్రల్ జైల్లో నిర్బంధించినప్పటి నుండి అన్ని విషయాలను తాడేపల్లి ప్యాలెస్ నుంచే పర్యవేక్షిస్తున్నారని.. చంద్రబాబుకు ప్రాణ హాని ఉన్నట్లు తాము అందోళన చెందుతున్నామని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా అనందబాబు ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఆరోగ్య, ప్రాణ రక్షణకు జగన్ రెడ్డి ప్రభుత్వం, జైళ్ల శాఖ అధికారులు అన్ని పటిష్ట చర్యలు చేపట్టాలని అయన డిమాండ్ చేశారు.

### హెల్త్ బులిటెన్ విడుదల చేసేది జైలు అధికారా : కళా వెంకట్రావు



చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై రాజమండ్రి జైలు అధికారి హెల్త్ బులిటెన్ విడుదల చేయటంపై తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావ్ విస్మయాన్ని, ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. జగన్ రెడ్డి ఆదేశాలే చట్టాలుగా కొనసాగుతుండటంతో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసానికి గురయ్యాయని, ప్రజలతోపాటు డాక్టర్లకు కూడా స్వేచ్ఛ లేకుండా పోయిందని ఆయన అన్నారు. చంద్రబాబు ఆరోగ్యం దృష్ట్యా అయనను ఎయిమ్స్‌కు గానీ, ఇతర పేరుగాంచిన ప్రైవేటు ఆసుపత్రికి గాని తరలించాలని అయన డిమాండ్ చేశారు.

### న్యాయ వ్యవస్థ కూడా స్పందించాలి: దేవినేని ఉమామహేశ్వరరావు



చంద్రబాబును వేధించటానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి చేస్తున్న కుటిల యత్నాలను న్యాయ వ్యవస్థ కూడా పరిగణన లోనికి తీసుకోవాలని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కోరారు. చంద్రబాబు అరోగ్య, ప్రాణ రక్షణ బాధ్యత ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శి, జైళ్ల డీజీపీలదేనని అయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తగు చర్యలు చేపట్టకపోతే ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.

## చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించండి

### జైళ్లశాఖ డీజీకి టీడీపీ వినతి

అమరావతి: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం క్షీణిస్తున్న దృష్ట్యా అయనకు మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్‌ని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు. జైల్లో చంద్రబాబు వున్న ప్రాంతాన్ని అయన ఆరోగ్యానికి తగ్గట్టుగా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబుకి చికిత్స అందించేందు కు అయన వ్యక్తిగత వైద్య బృందాన్ని అనుమతించాలని కోరారు. ఈ మేరకు జైళ్ల శాఖ డీజీకి అచ్చెన్నాయుడు ఈ-మెయిల్ ద్వారా తమ విన్నపాన్ని పంపించారు. అంతకుముందు వ్యక్తిగతంగా కలిసి మాట్లాడేందుకు టీడీపీ నాయకులు సమయం కోరగా జైళ్ల శాఖ డీజీ అపాయింట్మెంట్ ఇవ్వకపోవటంతో ఈ-మెయిల్ ద్వారా తమ విన్నపాన్ని పంపించారు.

చైతన్యరథం

# జైలులో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్‌దే బాధ్యత: యనమల

- చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్ట్ ఇస్తారని నిలదీత
- డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎందుకు బయటపెట్టడం లేదు?
- చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను పరీక్షలకు అనుమతించాలి
- చంద్రబాబుకు వచ్చిన సమస్యలతో లివర్, హార్ట్ పైనా ప్రభావం పడే ప్రమాదం



రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం కేంద్ర కాగారారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఏదైనా జరిగితే సీఎం జగన్ దే బాధ్యత అని శాసనమండలి ప్రతిపక్ష నేత, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు అన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు కాకుండా జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్టు ఇస్తారని ప్రశ్నించారు. రాజమహేంద్రవరంలో విద్యానగర్ లోని నారా లోకేష్ క్యాంప్ సైట్ లో యనమల రామకృష్ణుడు శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు ఆరోగ్యం గురించి జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ అధికారి ఇచ్చిన నివేదికలో ఏముంది? ఏ రిపోర్టులు చూసి ఆరోగ్యం బాగుందని బులిటెన్ బయటకు ఇచ్చారు? చేయాల్సిన కనీస పరీక్షలు చేయలేదు..రక్త పరీక్ష కూడా చేయలేదు. ఆరోగ్యం బాగోలేకనే చర్మంపై దద్దుర్లు, అలర్జీ వచ్చింది. చంద్రబాబు ఆరోగ్యంపై మొదటి నుండీ ప్రభుత్వం, అధికారులు తప్పుడు సమాచారం బయటకు ఇస్తున్నారు. హెల్త్ బులిటెన్ ఇచ్చినప్పుడు సంబంధిత అధికారులు విడుదల చేయాలి. కానీ జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ విడుదల చేస్తున్నారు. డాక్టర్లు పరిశీలించినట్లుగా ఆరోగ్య బులిటెన్ లో లేదు. చంద్రబాబు ముద్దాయి అన్న పదం వాడారు తప్ప డాక్టర్లు పరీక్షలు చేసినట్లు బులిటెన్ లో లేదు. డిప్యూటీ సూపరింటెండెంట్ తన సొంతంగా లేఖ రాసి బయటకు వదిలారు. డాక్టర్లు పరీక్షలు చేసిన రిపోర్టులు ఎక్కడున్నాయి.? డాక్టర్ విడుదల చేసిన మెడికల్ రిపోర్టు బయటపెట్టాలి...కానీ పెట్టలేదు. జైలులో చంద్రబాబు ఉండే రూము, అక్కడి పరిసర ప్రాంతం సరిగా లేకపోవడం వల్ల అనారోగ్య సమస్య వచ్చింది. ఓవర్ హెడ్ ట్యాంక్ కు బోరు నీళ్లు వెళ్తాయి.. ఆ ట్యాంకు శుభ్రం చేస్తున్నారో లేదో తెలీదు. అలాంటి నీళ్లతో చంద్రబాబు స్నానం చేయాల్సి వస్తోంది. చంద్రబాబు జాతీయ స్థాయి నేత..ఆయన గురించి ప్రభుత్వం తప్పకుండా ఆలోచించాలి అని యనమల అన్నారు.

### మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీ సమస్య వస్తుంది

తప్పుడు కేసులు..తప్పుడు సాక్ష్యాలతో అకారణంగా చంద్రబాబును ఇరికించారు. డాక్టర్లపై ఒత్తిడి తెచ్చి చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ఉన్నది ఉన్నట్లు చెప్పనీయడం లేదు. 5కేజీల బరువు తగ్గారు.. మరో 2 కేజీలుతగ్గితే కిడ్నీ సమస్యతలెత్తుంది.. దీనిపై స్పష్టత ఇవ్వాలి. ఈ వయసులో చంద్రబాబును ఇలాంటి కష్టాలు పెట్టడాన్ని ఖండిస్తున్నాం. ఆరోపణలు ఎదుర్కొనే వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడితే తక్షణమే ఆసుపత్రిలో చేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. చంద్రబాబుకు డస్ట్ ఎలర్జీ ఉంది. డీఐజీకి ఏం చెప్పినా తమకు పై నుండి ఒత్తిడి ఉందని చెప్తున్నారు. ప్రాక్టీసింగ్ లాయర్ గా నేను చంద్రబాబుతో ములాఖత్‌కు వెళ్లొచ్చు..కానీ నన్ను అనుమతించడం లేదు.నా అర్హత సర్టిఫికేట్ ఇచ్చినా ఒప్పుకోవడం లేదు. చంద్రబాబు ఆరోగ్య సమస్యల్లో ఉన్నారు. ఆయనకు పూర్తిగా పరీక్షలు చేయాల్సి ఉంది. చంద్రబాబు అనారోగ్యంపై లీగల్‌గా కూడా వ్యవహరిస్తాం. డాక్టర్లు ఇచ్చిన రిపోర్టులు కూడా మార్పులు చేసి సొంత రిపోర్టులు తయారుచేస్తున్నారు. చంద్రబాబు ఆరోగ్యంపై డాక్టర్లు కాకుండా సూపరింటెండెంట్ ఎలా రిపోర్టు ఇస్తారు.? డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎందుకివ్వడం లేదు.? టెస్టు చేసినప్పుడు డాక్టర్లు సంతకాలు చేయాల్సి ఉంటుంది. జైలు డిప్యూటీ సూపరింటెండెంట్‌తో తప్పుడు రిపోర్టు విడుదల చేయించారు. చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చి.. కోలుకునే దాకా డాక్టర్ల సమక్షంలో ఉంచాలి.. అవసరమైతే పోలీసుల సమక్షంలోనే ఉంచుకోవచ్చు. అనారోగ్యం ఇలాగే ఉంటే లివర్, హార్ట్ పై ప్రభావం ఉంటుంది. ప్రైవేట్ డాక్టర్లను సంప్రదించగా సీరియస్ అంశంగా చెప్పారు. గతంలో లాలూ ప్రసాద్ యాదవ్ జైల్లో అనారోగ్యంతో ఉన్నప్పుడు వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. ఇక్కడి వాతావరణ పరిస్థితుల వల్ల చంద్రబాబు ఉండే గదిలో ఫ్యాన్ వేసినా ఇంకా వేడి పెరుగుతుంది..దుమ్ము వల్ల ఇంకా ఎలర్జీ పెరిగే అవకాశం ఉంది. వాళ్లు ఏం మందులు ఇచ్చారో కూడా తెలీదు..కనీసం వ్యక్తిగత డాక్టర్లకు కూడా సమాచారం ఇవ్వలేదు. ఏం మందులు ఇచ్చారో అనుమానం ఉంది. చంద్రబాబు వద్దకు వ్యక్తిగత డాక్టర్లను అనుమతించాలి. మెడికల్ రిపోర్టు రాసే అధికారం సూపరింటెండెంట్ కు ఎవరిచ్చారు.? ఆరోగ్య సమస్యపై కోర్టును కూడా ఆశ్రయించి బుద్ధి చెప్తాం. చంద్రబాబు ఆరోగ్య పరీక్షలు చేసి డాక్టర్లు ఇచ్చిన రిపోర్టు ఎక్కడుంది.? చంద్రబాబు ఆరోగ్యం పాడైనా పర్వాలేదన్న కక్షపూరిత వ్యవహారంలో ప్రభుత్వం ఉంది. ఏయే మందులు ఇస్తున్నారో కూడా చూపించడం లేదు. రూల్ ప్రకారం లోకల్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జైలును సందర్శించవచ్చు..కానీ అనుమతించడం లేదని రామకృష్ణుడు ఆరోపించారు.

## చంద్రబాబు ఆరోగ్యంతో
# జగన్‌రెడ్డి చెలగాటం: బాలకృష్ణ

**తక్షణమే ఆయనకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని డిమాండ్**

అమరావతి: అభివృద్ధిలో చంద్రబాబుని ఎదుర్కోలేక అక్రమ కేసులు బనాయించి జైలుపాలు చేసినా కూడా జగన్మోహన్ రెడ్డి పగ చల్లారినట్లు లేదని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విమర్శించారు. చంద్రబాబుని ప్రజల నుంచి దూరం చేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్ర చేస్తున్నాడు. 73 ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నాడు. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబుకి 34 రోజులుగా జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందిపెట్టడమే కాకుండా ఆయన్ను అనారోగ్యంపాలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండ్ హెల్త్‌రిపోర్ట్ ఇవ్వడం జగన్ రెడ్డి కుటిల రాజకీయంలో భాగం కాదా? ఒక తెల్లకాగితంపై మీ ఇష్టమొచ్చినట్టు



రాసుకుని సంతకం పెట్టే అథారిటీ జైలు అధికారికి ఎవరిచ్చారు. సొంత పార్టీ ఎంపీ రఘురామరాజును శారీరకంగా హింసించి దొంగ రిపోర్టులు ఇచ్చినట్టే చంద్రబాబు గారి విషయంలో చేస్తున్నారు. చంద్రబాబు ఏమీ జగన్‌రెడ్డిలా అవినీతి చేసి జైలు కెళ్లలేదు. జగన్‌రెడ్డిలా ముద్దాయికాదు. జైల్లో పెట్టేశాం... మా ఇష్టమొచ్చినట్టు చేస్తామంటే కుదరదు.

చంద్రబాబు వ్యక్తిగత వైద్యులతో చికిత్స అందించేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారు? చంద్రబాబు నెల రోజుల్లో 5 కేజీల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. మరో 2 కేజీలు బరువు తగ్గితే ఆ ప్రభావం కిడ్నీలపై పడే అవకాశం ఉంది. విరిగిన ఎముకలు ఎక్స్ రేలో కనిపించకుండా మ్యానేజ్ చేసే ఘనులకు జగన్‌రెడ్డి దగ్గర కొదవేలేదు. చంద్రబాబు ఆరోగ్యంపై ప్రజల్లో భావోద్వేగాలు రాకుండా ఉండటం కోసం ఎంతకు దిగజారేందుకైనా జగన్‌రెడ్డి సిద్ధం. తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను అనుమతించాలి. ఎయిమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాలి. చంద్రబాబుకి ఏమైనా జరిగితే జగన్ రెడ్డిదే బాధ్యత అని శుక్రవారం ఒక ప్రకటనలో బాలకృష్ణ హెచ్చరించారు.

## చంద్రబాబు ప్రాణాలకు ముప్పు వాటిల్లితే జగన్ దే బాధ్యత: కంభంపాటి

అమరావతి: మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రాణాలతో ఏపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ కంభంపాటి రామమోహనరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

చంద్రబాబు ఆరోగ్యాన్ని దెబ్బతీసి అడ్డుతొలగించుకునే కుట్ర చేస్తున్నారని శుక్రవారం ఒక ప్రకటనలో కంభంపాటి ఆరోపించారు. చేయని నేరానికి, జరగని అవినీతికి 34 రోజులుగా చంద్రబాబును జైల్లో పెట్టారు. డీహైడ్రేషన్, దద్దుర్లు, స్కిన్ ఎలర్జీలతో ఆయన బాధపడుతుంటే సీఎం



జగన్మోహనరెడ్డి సామర్లకోట సభలో వెటకారం చేయడం అమానవీయం, గర్హనీయం. డీహైడ్రేషన్ గురించి, స్కిన్ ఎలర్జీలపై వారం రోజుల క్రితమే మాజీ సీఎం ఫిర్యాదు చేసినా సరైన చికిత్స అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నాం. చంద్రబాబు ఆరోగ్యం క్షీణించిందనటానికి వైద్యులిచ్చిన ఎమర్జెన్సీ మెడికల్ రిపోర్టే సాక్ష్యం. తక్షణమే ఆయన్ను హైదరాబాద్ తరలించాలి, వ్యక్తిగత వైద్యుల పర్యవేక్షణలో నిపుణులైన వైద్యుల ద్వారా అత్యున్నత వైద్యం ఎమర్జెన్సీ ప్రాతిపదికన అందించాలి. చంద్రబాబు ప్రాణాలకెటువంటి ముప్పు వాటిల్లినా సీఎం జగన్మోహనరెడ్డే బాధ్యత వహించాల్సి ఉంటుందని కంభంపాటి స్పష్టం చేశారు.

పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉండే కృష్ణా డెల్టా..

## వైసీపీ పాలనలో ఎడారిని తలపిస్తోంది: అనగాని

- సాగునీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంది
- అన్నదాతల్ని ఆదుకోలేని ప్రభుత్వం ఉంటే ఎంత లేకుంటే ఎంత?
- ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా



అమరావతి: ఎప్పుడూ పచ్చని పంటలతో సస్యశ్యామలంగా ఉండే కృష్ణా డెల్టా ప్రాంతం వైసీపీ పాలనలో ఎడారిని తలపిస్తోందని రేపల్లె టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ విమర్శించారు. వ్యవసాయానికి నీరే ప్రాణాధారం,అలాంటి నీటిని అందించలేని ప్రభుత్వం ఎందుకని శుక్రవారం ఒక ప్రకటనలో అనగాని ప్రశ్నించారు. కృష్ణా నదీ జలాల నిర్వహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. సాగునీటి కాలువల నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యంతో రైతులు బలవుతున్నారు. సకాలంలో కాలువల పూడిక, తూటికాడ తీయకపోవటం.. కృష్ణా డెల్టాలో కాలువలు, మురికి కాలువల మరమ్మత్తులకు నిధులు కూడా ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడంతో చివరి ఆయకట్టుకు నీరందటం లేదు. కాలవల కట్టలు బలహీనమవటంతో విడుదల చేసిన కొద్దిపాటి నీటికే కట్టలు తెగిపోయి రైతులు నష్టపోతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదు. దీంతో వేల ఎకరాల ఆయకట్టు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని అనగాని ఆవేదక వ్యక్తం చేశారు.

### అన్నదాతల్ని ఆదుకోలేని ప్రభుత్వం ఉన్నా లేకున్నా ఒకటే

ప్రభుత్వ చేతకానితనం వల్ల పంట పొలాలకు నీరు అందక రేపల్లె నియోజకవర్గంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీళ్ల లేక నిజాంపట్నం, రేపల్లె, నగరం మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయి. లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు వేసిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పొట్ట దశలో ఉన్న పంటకు నీరు అత్యంత అవసరమన్న కనీస స్పృహ కూడా ప్రభుత్వానికి లేకపోవటం సిగ్గుచేటు. కళ్ల ముందే పంట ఎండిపోవటంతో రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. మరో వైపు పండించిన పంటలకు ప్రభుత్వం సరైన గిట్టుబాటు ధర కల్పించలేకపోతోంది. అన్నదాతల్ని ఆదుకోలేని ప్రభుత్వం ఉంటే ఎంత లేకుంటే ఎంత? కౌలు రైతుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. ప్రభుత్వ చర్యలతో రైతుల నోటికి, చేతికి దూరం పెరిగిపోయింది. దేశానికి వెన్నెముకగా ఉన్న రైతు వెన్నెముకను జగన్ ప్రభుత్వం విరగ్గొట్టింది. రైతుల్ని కన్నీరు పెట్టించిన ఏ ప్రభుత్వం బాగుపడలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి కృష్ణా జలాలు విడుదల చేసి డెల్టా ప్రాంత రైతుల్ని ఆదుకోవాలి. రైతులు కోసం ఏ త్యాగానికైనా నేను సిద్ధం. అవసరమైతే నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయదానికి వెనుకాడను. ఎమ్మెల్యే పదవి నాకు నియోజకవర్గ ప్రజలు పెట్టిన భిక్ష, వారి కంటే నాకు ఏ పదవీ ఎక్కువ కాదు. ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలి. లేకుంటే నాగలిని శిలువగా మోస్తూ రైతుల పక్షాన పోరాటానికి శ్రీకారం చుట్టి తక్షణమే పదవికి రాజీనామా చేస్తానని అనగాని స్పష్టం చేశారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడే బాధ్యత కేంద్రానిదే

## సైకో సీఎం రావటం రాష్ట్ర ప్రజల దురదృష్టమన్న అశోక్ గజపతి

- చంద్రబాబుపై అత్యాచారం కేసు తప్ప అన్ని సెక్షన్లూ పెట్టారు
- టీడీపీ అధినేత పట్ల అమానుషంగా వ్యవహరిస్తున్నారు
- 16 నెలలు జైల్లో ఉన్న జగన్.. చంద్రబాబుపై ఆరోపణలు చేస్తున్నారు



రాజమహేంద్రవరం: దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత కేంద్రానిదేనని కేంద్ర మాజీ మంత్రి,టీడీపీ సీనియర్ నేత పూసపాటి అశోక్ గజపతి రాజు అన్నారు. రాష్ట్రంలో సీఎంగా జగన్ బాధ్యతలు తీసుకున్నాక ప్రజల హక్కులు హరిస్తున్నారని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టు అనంతరం రాజమహేంద్రవరంలోనే ఉంటున్న ఆయన సతీమణి భువనేశ్వరిని శుక్రవారం అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో వచ్చి పరామర్శించారు. అనంతరం అశోక్ గజపతి మీడియాతో మాట్లాడారు. చంద్రబాబును అరెస్టు చేసిన రోజున ఆయనపై రేప్ కేసు తప్ప అన్ని సెక్షన్లూ చూపించారు. అక్రమంగా జైల్లో పెట్టిన వ్యక్తికి కనీసం మంచినీళ్లు కూడా ఇవ్వరా? చంద్రబాబు పట్ల ఈ ప్రభుత్వం అమానుషంగా వ్యవహరిస్తోంది.. ఇది సైకో వ్యవహారం కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబునాయుడు ఎందులోనూ దోషి కాదు. ధర్మం ప్రకారం చంద్రబాబు రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే నాయకుడు.ప్రజాస్వామ్య కృషికి పాటుపడే వ్యక్తికి ప్రజాస్వామ్య వ్యతిరేకులు అడ్డు తగులుతున్నారు. దేశంలో పార్లమెంట్ కూడా ఉంది.. ప్రతిపక్ష నేతలను లోపలేసి పార్లమెంట్ నడుపుతున్నారా? ఏంటి ఈ తమాషాలు? చంద్రబాబు పర్యటనలో దాడులు చేస్తున్నారు. ఎన్ఎస్జీ సిబ్బందికి కూడా గాయాలవుతున్నాయి. వైసీపీ మంత్రులు చట్టవిరుద్ధంగా రోడ్లపై చొక్కాలిప్పుతున్నారు..డ్యాన్సులు వేస్తున్నారు. కానీ వారిపై కేసులుండవు. రాష్ట్రంలో జరిగే పరిస్థితులు కేంద్రం ఎన్ని రోజులు గమనిస్తుందో గమనించనీయండి. పరిస్థితులు గమనించి రాజ్యాంగాన్ని అమలు చేయడం కేంద్రం ధర్మం. ధర్మాన్ని రాగద్వేషాలకు అతీతంగా అమలు చేస్తామని పదవులు తీసుకునేటప్పుడు ప్రమాణం చేశారు. ధర్మాన్ని అమలు చేయాలనే అడుగుతున్నామని అశోక్‌గజపతిరాజు స్పష్టం చేశారు.

### కోర్టులు ఎన్నిసార్లు మొట్టికాయలు వేసినా ఈ సీఎంకు బుద్ధిరాలేదు

జైల్లో సదుపాయాలు ప్రభుత్వమే ఇవ్వాలి. ఒక వ్యక్తిని జైల్లో పెట్టేది కరోనా అంటించి,డీహైడ్రేషన్ అయ్యేలా చేయడానికా.? హత్యలు చేసిన వాళ్లకు మంచినీళ్లు ఇస్తున్నారు. చంద్రబాబుకు డీహైడ్రేషన్ అంటే బాడీలో ఫ్లూయిడ్స్ తగ్గినట్లే. న్యాయం కోసం పోరాడాలి.. మేం తప్పకుండా పోరాడుతాం. ప్రజాస్వామ్య బద్ధంగా గతంలో పెద్దలు పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. మేం ఎవరి బెదిరింపులకూ లొంగం. ప్రజాస్వామ్యాన్ని కాపాడతామని ప్రమాణం చేసి పదవులు తీసుకున్నాం..పదవులు పట్టుకుని వేలాడటానికి కాదు. కేంద్రమంత్రిగా నేను రాజీనామా చేసినప్పుడు.. రాష్ట్రానికి చట్టరీత్యారావాల్సిన 18అంశాలు రాలేదని రాజీనామా చేసి దండం పెట్టి బయటకు వచ్చాం. మన దురదృష్టం ప్రకారం ప్రజలకు సీఎంగా సైకో వ్యక్తి తగిలారు. రాష్ట్రం గంజాయితో నిండిపోయింది. ఏం మాట్లాడినా ఈ సైకో జైలు పాలుజేస్తున్నాడు. ఎన్నిసార్లు సుప్రీం మొట్టికాయలు వేసినా ఈ ముఖ్యమంత్రి మారలేదు. రాజధాని అంశాన్ని ఇంకా లాగుతూనే ఉన్నాడు. రాజ్యాంగంలోని అన్ని హక్కులను హరిస్తున్నాడు.. అందుకే అందరూ సైకో అని పిలుస్తున్నారు.జగన్‌పై సీబీఐ విచారణ చేసినప్పుడు ఎన్నోసార్లు పరిశీలించి, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారని నిర్ధారించుకున్న తర్వాత రిమాండ్‌కు పంపారు. అదే సీబీఐ ఇప్పుడు మన రాష్ట్రంలో సరిగా పని చేస్తోందా? అవినాష్‌రెడ్డిని వివేకా హత్య కేసులో అరెస్టు చేయడానికి కర్నూలు వచ్చినప్పుడు ఆసుపత్రిలో దాచిపెట్టి వెళ్లనీయకుండా అడ్డుకున్నారు.ఇలాగే ప్రభుత్వాలు నడుస్తాయా... చట్టాలు ఎవరికీ చుట్టాలు కాదు. మన దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడటం అందరి ధర్మం. మొరార్జీ దేశాయ్, వాజ్ పేయ్ కూడా జైలుకు వెళ్లి వచ్చారు. చంద్రశేఖర్ కూడా జైలుకెళ్లొచ్చాక ప్రధాని అయ్యారు. 16 నెలలు జైల్లో ఉండి బెయిల్‌పై వచ్చి చట్టాన్ని ఎలా చుట్టంగా మార్చుకోవాలో నేర్పిస్తున్నారు. ప్రజాస్వామ్యానికి ఇది మంచిది కాదు. గతంలో అచ్చెన్నాయుడును అరెస్టు చేయించి కరోనా తగిలించి, పైల్స్ ఆపరేషన్ కూడా చేయించుకోనీలేదు. ప్రస్తుత ప్రభుత్వాలు ఆఖరి దశకు వచ్చాయి. మళ్లీ మీరు ఉంటారని మేము నమ్మడం లేదు. ఇప్పుడైనా కనీసం రాగద్వేషాలకు అతీతంగా పని చేయాలి. టీడీపీని ఎన్టీఆర్ తెలుగువారి కోసం స్థాపించారు. తెలుగు ప్రజల కోసం టీడీపీ ఎప్పుడూ పోరాడుతూనే ఉంటుందని అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.

# ప్రభుత్వ తీరు అరాచకం.. అన్యాయం

- టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం సరికాదు
- ప్రభుత్వ వైఖరిపై ఎంపీ రామ్మోహన్ నాయుడు మండిపాటు



ఢిల్లీ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆరోగ్యం పట్ల ప్రభుత్వ తీరు.. అరాచక పాలనకు అద్దం పడుతోందని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు ఆక్షేపించారు. ఏదో ఒక విధంగా ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశంతోనే పరిశుభ్రమైన తాగునీరు కూడా అందించడం లేదని దుయ్యబట్టారు. రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్న చంద్రబాబు ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ.. ఆయన ఢిల్లీలో మీడియాతో శుక్రవారం మాట్లాడారు.దాదాపు 40రోజులుగా ఏం చెయ్యకూడదో అన్నీ వైసీపీ ప్రభుత్వం చేస్తోందన్నారు. అక్రమ కేసులకు చంద్రబాబు వెరవక పోవడం, ప్రజలు సైతం నమ్మే పరిస్థితి లేకపోవడంతో.. ఆరోగ్యానికి ఇబ్బంది కలిగే విధంగా ఉద్దేశ పూర్వకంగానే కుట్రలు పన్నారని విమర్శించారు. ఇప్పటికే 5కిలోలు క్షీణించారని, ఇదే కొనసాగితే ఆయన కిడ్నీలకు ప్రమాదం వాటిల్లే ప్రమాదం ఉందని ఆందోళన చెందారు. 14ఏళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి సేవలందించిన వారి భద్రత విషయంలోనే ప్రభుత్వం ఇలా ఉంటే.. ఇక రాష్ట్రంలో సాధారణ ప్రజానీకం పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చని ఎద్దేవా చేశారు. ఇంటింటికీ డాక్టర్ అని ఊదరగొడుతున్న ప్రభుత్వం.. మరి చంద్రబాబు వ్యక్తిగత వైద్యుడిని కూడా అనుమతించే విషయంలో సజ్జల రామకృష్ణారెడ్డి వ్యంగ్య వ్యాఖ్యలు చేయడం..అవగాహనా రాహిత్యానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా తప్పిదాన్ని గ్రహించాలని, ప్రత్యేక పరీక్షలు చేయించడంతో పాటు పూర్తిబాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబు ఆరోగ్యంపై సజ్జల రాసిచ్చిందే అధికారులు చదివారు

## ప్రభుత్వం వాస్తవాలు దాచిపెడుతోంది: మాజీ మంత్రి జవహర్



రాజమహేంద్రవరం: వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని చంద్రబాబు ఆరోగ్యంపై జగన్ ప్రభుత్వం తప్పుడు సమాచారాన్ని బయటకు పంపుతోందని టీడీపీ నేత, మాజీ మంత్రి కొత్తపల్లి జవహర్ ఆరోపించారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల రిపోర్టు కాకుండా సజ్జల రామకృష్ణారెడ్డి స్క్రిప్టును అధికారులు విడుదుల చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జైల్లో అపరిశుభ్ర వాతావరణం, కలుషిత నీటిని సరఫరా చేయడం వల్లే చంద్రబాబుకు అలర్జీ వచ్చింది. జైల్లో ఉన్న డాక్టర్లు.. జీజీహెచ్ డాక్టర్లకు సమాచారం ఇచ్చారు. వాళ్లు వచ్చి పరీక్షలు చేసి చంద్రబాబు బాగానే ఉన్నారు, కేజీ బరువు పెరిగారని చెప్తున్నారు. చంద్రబాబు జైలుకు తరలించే సమయంలో 72 కేజీలు ఉన్నారు..కానీ ఇప్పుడు 67కేజీలే ఉన్నారు. బరువు ఏ విధంగా తగ్గారు, డీ హైడ్రేషన్‌కు ఎలా గురయ్యారు?అధికారులు సమాధానం చెప్పాలి. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితులపైనా ప్రభుత్వం రాజకీయ విమర్శలు చేయడం వెనుక సజ్జల స్క్రిప్టు కనిపిస్తోంది. చంద్రబాబు ఆరోగ్యం పట్ల ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి. రక్త పరీక్షలు కూడా చేయకుండా ఆయింట్మెంట్ ఇచ్చి అన్నీ చేశామని చెప్తున్నారు. తాను డీహైడ్రేషన్‌కు గురైనట్లు స్వయంగా చంద్రబాబే చెప్పారు. అలర్జీకి గురయ్యారని డాక్టర్లు కూడా చెప్పారు. టెస్టులు చేసిన రిపోర్టులను డాక్టర్లు విడుదల చేయలేదు. చంద్రబాబు బాగానే ఉన్నారని జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ ద్వారా బులెటిన్ విడుదల చేయించారు. చంద్రబాబు ఆరోగ్యంపై మాకు పూర్తి అనుమానాలు ఉన్నాయి. భద్రతపైనా ఆందోళన ఉంది. వ్యవస్థలను జగన్ మేనేజ్ చేసి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. చంద్రబాబును వెంటనే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు.ఏ మందులు ఇచ్చారో డాక్టర్లు చెప్పాలి. వివరాలు బయట పెట్టాలని జవహర్ డిమాండ్ చేశారు.

# గాలి భానుప్రకాష్ కారుపై వైసీపీ నేతల దాడి

చిత్తూరు: చిత్తూరు జిల్లా నగరిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ నగరి ఇన్‌చార్జ్ గాలి భానుప్రకాష్ కారుపై వైసీపీ నేతలు దాడి చేశారు. జనసేన ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి వెళుతుంటే ఈ ఘటన జరిగింది.

శుక్రవారం నగరి ప్రభుత్వ ఆసుపత్రి వైపు నుంచి అన్నదానం చేసే ప్రాంతానికి గాలి భాను వెళుతుంటే వైసీపీ శ్రేణులు కారును అడ్డుకుని దాడి చేశారు. ఈ ఘటనలో కారు అద్దాలు ధ్వంసం అయ్యాయి. సమాచారం తెలుసుకున్న టీడీపీ కార్యకర్తలు ఘటన స్థలానికి భారీగా చేరుకుంటున్నారు. కాగా నగిరిలో రైతులకు అన్నదానం చేయటాన్ని పోలీసులు అడ్డుకున్నారు. 30 యాక్ట్ అమల్లో ఉందని, ముందస్తు అనుమతి లేదంటూ అన్నదానాన్ని అడ్డుకున్నారు. మంత్రి రోజా ఆదేశాలతోనే పోలీసు ఉన్నతాధికారులు అడ్డుకున్నారని జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలోని జనసేన నేతలను హౌస్ అరెస్ట్ చేశారు. దీంతో రైతులకు చేయదలచిన అన్నదానం కార్యక్రమానికి సిద్ధం చేయించిన ఆహార పదార్థాలను జనసేన నేతలు తిరుపతి ప్రెస్ క్లబ్ వద్ద, రుయా ఆసుపత్రి వద్ద పంపిణీ చేశారు.

### నారా భువనేశ్వరికి

# సంఘీభావం

## అశోక్ గజపతి రాజు సహా పలువురు నేతల మద్దతు



టీడీపీ అధినేం నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరిని పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు కలిశారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి భువనేశ్వరికి సంఘీభావం తెలిపారు. భువనేశ్వ రిని మాజీ మంత్రులు సుజయ కృష్ణ రంగారావు, పీతల సుజాత, పార్టీ నేతలు నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, మద్దిపాటి వెంకట్ రాజు, చింతకాలయ విజయ్ తో పాటు పలువురు నేతలు కలిశారు. ఇక పోతే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు భువనేశ్వరిని కలసి మద్దతు ప్రకటించారు. దూర ప్రాంతాల నుంచి వచ్చి మద్దతు తెలిపిన ప్రజలకు భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు.















## నేటి రాజకీయాలు చూస్తే చీదరేస్తోంది: వెంకయ్య

### కాసరనేని జీవిత విశేషాలపై ప్రత్యేక సంచిక ఆవిష్కరణ



గుంటూరు : నేటి రాజకీయాల్ని చూస్తుంటే జుగుప్స కలుగుతోందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. గుంటూరులో శుక్రవారం డాక్టర్ కాసరనేని సదాశివరావు శతజయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన సదాశివరావు జీవిత విశేషాలపై ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వెంకయ్య నాయుడు వైద్య, కళా, రాజకీయ రంగాలకు కాసరనేని చేసిన సేవల్ని కొనియాడారు. ఒక సాధారణ కుటుంబంలో పుట్టి ఉన్నత స్థాయికి ఎదిగిన కాసరనేని జీవితం అందరికీ స్ఫూర్తి అన్నారు. ప్రస్తుత రాజకీయాలను చూస్తే చీదరేస్తోందని, కొందరు నాయకుల వ్యవహారం చూసి సిగ్గు పడాల్సి వస్తోందన్నారు. అందుకే ప్రజలు మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని సూచించారు.

# చంద్రబాబుకి ఏమైనా జరిగితే రాష్ట్రం అగ్ని గుండమే



అమరావతి చైతన్యరథం: చంద్రబాబు నాయుడిని ప్రజల నుంచి దూరం చేసేందుకు తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్రలు జరుగుతున్నాయని టీడీపీ నేతలు అన్నారు. చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌కి నిరసనగా టీడీపీ శ్రేణులు శుక్రవారం 31వ రోజూ రాష్ట్ర వ్యాప్తంగా దీక్షలు, ర్యాలీలు,



దేవాలయాలలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. 73 ఏళ్ల చంద్రబాబు ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు.. స్కిన్ ఎలర్జీతో బాధపడుతున్న చంద్రబాబుకు 34 రోజులుగా జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందిపెట్టడమే కాకుండా ఆయన్ను అనారోగ్యం పాలు చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయి. డాక్టర్ల పేరుతో జైలు సూపరింటెండ్ హెల్త్ రిపోర్ట్ ఇవ్వడం జగన్ రెడ్డి కుటిల రాజకీయం భాగం కాదా? ఒక తెల్లకాగితంపై మీ ఇష్టమొచ్చినట్టు రాసుకుని సంతకం పెట్టే అథారిటీ జైలు అధికారికి ఎవరిచ్చారు. సొంత పార్టీ ఎంపీ రఘురామరాజును శారీరకంగా హింసించి దొంగ రిపోర్టులు ఇచ్చినట్టే చంద్రబాబుగారి విషయంలో చేస్తున్నారు. చంద్రబాబు ఏమీ జగన్ రెడ్డిలా



అవినీతి చేసి జైలు కెళ్లలేదు. జగన్ రెడ్డిలా ముద్దాయి కాదు. జైల్లో పెట్టేశాం...మా ఇష్టమొచ్చినట్టు చేస్తామంటే కుదరదు. చంద్రబాబు వ్యక్తిగత వైద్యులతో వైద్యం చేసేందుకు ఎందుకు నిరాకరిస్తున్నారు? చంద్రబాబు నెల రోజుల్లో 5 కేజీల బరువు తగ్గడం ఆందోళన కలిగిస్తోంది.



**ఆయనను ప్రజల నుంచి దూరం చేసేందుకు**
**తాడేపల్లి ప్యాలెస్ వేదికగా కుట్రలు**
**టీడీపీ అధినేత అక్రమ అరెస్ట్‌పై 31వ రోజూ కొనసాగిన నిరసనలు**



తక్షణమే చంద్రబాబు వ్యక్తిగత వైద్యులను అనుమతించాలి. ఎయిమ్స్ లాంటి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో చేర్పించి మెరుగైన వైద్యం అందించాలి. చంద్రబాబు గారికి ఏమైనా జరిగితే జగన్ రెడ్డిదే బాధ్యత అని నేతలు హెచ్చరించారు.

## టీడీపీ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమాల వివరాలు

నెల్లూరు జిల్లా ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు రావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగప నాయుడు అధ్వర్యంలో షిర్డీ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర



(నాని) అధ్వర్యంలో ఎస్‌వీఎన్ కాలనీ ఆర్ కన్వెన్షన్ లో విష్ణు సహస్రనామ పారాయణం చేసారు.

కాకినాడ జిల్లా జగ్గంపేటలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జ్యోతుల నెహ్రూ, జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ అధ్వర్యంతో శ్రీ సర్వకామదాంబ సమేత శ్రీ ఉమా చంద్రశేఖర స్వామి ఆలయంలో పంచామృతాభిషేకాలు, కుంకుమార్చన నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ, మణి దంపతుల అధ్వర్యంలో ప్రత్యేక పార్థనలతో పాటు యూనిట్ స్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి చంద్రబాబు ఎలాంటి తప్పు చేయలేదని వివరించారు.



రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎంఎస్ రాజు ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి మంగళగిరిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపడుతున్న సైకిల్ యాత్రను పరిటాల సునీత, కాలువ శ్రీనివాసులు ప్రారంభించారు. కదిరి ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ అధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందిర్పి మండలంలోని జామియా మసీదు నందు మాజీ



కో-ఆప్షన్ నెంబర్ తాహీర్ బాషా అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అధ్వర్యంలో ఆమంచర్ల గ్రామంలో సంఘీభావ సదస్సు చేపట్టి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించారు. మాజీ మంత్రి పొంగూరు



నారాయణ అధ్వర్యంలో నెల్లూరులోని నవాబుపేట శివాలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో ఇన్‌ఛార్జ్ ఉమామహేశ్వర నాయుడు అధ్వర్యంలో కళ్యాణదుర్గంలో నిరసన, ర్యాలీ చేపట్టారు.

ప్రకాశం జిల్లా కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి ఆందోళన నిర్వహించారు.

మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో తెనాలి పట్టణం చిట్టి ఆంజనేయ స్వామి గుడి నాలుగు రోడ్ల కూడలిలో నిరసన చేపట్టారు.



నంద్యాల జిల్లా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి అధ్వర్యంలో శ్రీ యాగంటి ఉమామహేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ చింతలపూడిలో గంటా మురళీ అధ్వర్యంలో రోడ్డుపై నిరసన ధర్నా నిర్వహించారు.







సంపాదకీయం

చైతన్యరథం

# పాలన చేతకాక ప్రాంతాల మధ్య విద్వేషాలు!

మోసం, అబద్దాలు, మూర్ఖత్వం జగన్ రాజకీయ సిద్ధాంతాలు. వీటి పునాదుల పైనే రాజకీయ పార్టీని స్థాపించారు. వాటి పునాదుల పైనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. వాటితోనే పాలన సాగిస్తున్నారు. రాష్ట్రంలో జగన్ మోసాలకు, అబద్దాలకు, మూర్ఖత్వానికి మోసపోని వర్గం, రంగం లేదు. జగన్ మోసం చెయ్యడం లేదని ఆయనకి మద్దతు ఇచ్చే కొందరు మేధావులు కూడా చెప్పలేరు. జగన్ వ్యాపార, రాజకీయ జీవితం మొత్తం మోసాలకు, అబద్దాలకు, మూర్ఖత్వానికి నిలయం. హైదరాబాద్‌ను మించిన మహానగరాన్ని నిర్మిస్తానని, రాజధాని ఎక్కడ పెట్టినా అభ్యంతరం చెప్పను, కానీ రాష్ట్రానికి మధ్యలో ఉండేలా చూడండి, విజయవాడ పరిసర ప్రాంతాల్లో రాజధాని నిర్మాణాన్నితానెప్పుడూ వ్యతిరేకించనని నమ్మబలికిన పెద్ద మనిషి అధికారంలోకి రాగానే ఊసరవెల్లి మాదిరిగా మాట మార్చి మూడు రాజధానులు అంటూ కొత్త పల్లవి అందుకొన్నారు. అమరావతి దుంప నాశనం చేసేందుకు రాజధానిని విశాఖకు తరలింపుపై కట్టుకథలు, పిట్టల దొరల మాటలు చెబుతున్నారు.విశాఖకు రాజధానిని తరలించడం అంటే సుప్రీంకోర్టు ఉత్తర్వులను దిక్కరించడమే. విశాఖ అభివృద్ధిపై దృష్టి పెట్టామని చెబుతున్న ప్రభుత్వం, మరి రాయల సీమ పరిస్థితి ఏమిటి? వెనుక బడిన ప్రాంతాల్లో రాయల సీమ ఉన్నట్లా? లేనట్లా జగన్ సమాధానం చెప్పాలి. అమరావతిపై కాలకూట విషయాన్ని విరజిమ్ముతున్న జగన్ మోసకారి మాయోపాయాలను ప్రజలు అర్థం చేసుకోవాలి. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయాన్ని, మంత్రులు, ఇతర ఉన్నతాధికారుల కార్యాలయాలు, వసతి సదుపాయాలను కూడా విశాఖలో ఏర్పాటు చేయడాని కంటూ జారీ చేసిన బూటకపు జీఓ 2015 చూస్తే జగన్ మోసం అర్థం అవుతుంది. ప్రభుత్వం చీకటి జీవోలో ఎన్ని నంగనాచి నీతికబుర్లు చెప్పినా, ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నాలుగేళ్లుగా ఊదర గొడుతున్న మూడు రాజధానుల ప్రణాళిక మేరకే దొంగ జీఓ 2015 విడుదల చేశారని ప్రజలే అంటున్నారు. వెనుక బడిన ప్రాంతంలో చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమీక్షించడానికి ముఖ్యమంత్రి, మంత్రులు తరచూ ఆ ప్రాంతంలో పర్యటించాల్సి వస్తుందట. ఆ సమయాల్లో ఉన్నతాధికారులు కూడా ముఖ్యమంత్రి, మంత్రులతో కలిసి పర్యటిస్తారట, రాత్రి పూట కూడా అక్కడే బస చేయాల్సి వస్తుందట, ఈ నేపథ్యంలో మంత్రులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు జరిపేందుకు ముఖ్యమంత్రి విశాఖలో బస చేస్తారట. సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను క్షేత్రస్థాయి సిబ్బందికి తక్షణమే చేరవేయడం సాధ్యపడుతుందట. ఈ ప్రక్రియ సజావుగా సాగడం కోసం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంతో పాటు, ఇతర సహాయ సీనియర్ అధికారులకు వసతి సౌకర్యాలను అక్కడ ఏర్పాటు చేయాల్సి వస్తోంది అని 2004- 2015 జీవోలు జారీ చేసి ఉత్తరాంధ్రా వెనుకబాటు తనం గురించి పెద్ద ఉపోద్ఘాతం రాశారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఇటువంటి కృషి అవసరమని ఇప్పుడే ప్రభుత్వం గుర్తుకు వచ్చిందా? గడచిన నాలుగున్నరేళ్లుగా ముఖ్యమంత్రి, మంత్రులు, ఇన్‌ఛార్జి మంత్రులు, ఉన్నతాధికార్లు ఎంతమంది వెనుక బడిన ప్రాంతాల్లో ఎన్ని సార్లు పర్యటించారు? ఏమి అభివృద్ధి చేశారు.

నాలుగున్నరేళ్లుగా కక్ష సాధింపులతో,ప్రతిపక్షాల పై దండ యాత్రలు చేసిన జగన్ రెడ్డి నాలుగునెలల్లో ఎన్నికలు వస్తున్నా యని ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టేందుకు చీకటి జీవో లతో రాజధానిని దొడ్డి దారిలో విశాఖకు తరలిస్తు న్నారు. మొన్నటి వరకు విశాఖలో ఋషి కొండపై కడుతున్నది సియం క్యాంపు ఆఫీసు కాదు. పర్యాటక శాఖ రిసార్ట్స్ మాత్రమే అని బుకాయించారు. ఇప్పుడు ఉత్తరాంధ్రా అభివృద్ధి కోసం విశాఖలో సియం క్యాంపు అఫీసు,వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామంటూ ప్రజల్ని మభ్యపెడుతున్నారు. ఉత్తరాంధ్రా వెనుక బాటు తనం,అభివృద్ధి కోసం అంటూ ఆరాటపడుతున్న జగన్ రెడ్డి విశాఖలో సియం కార్యాలయం,ప్రభుత్వం శాఖలు ఏర్పాటు చేస్తే ఉత్తరాంధ్రా అభివృద్ధి అవడం సాధ్యమా జగన్ రెడ్డి?

ఉత్తరాంధ్రా అభివృద్ధి గురించి ముఖ్యమంత్రి, మంత్రులు మాట్లాడుతుంటే గురివిందలు కూడా సిగ్గుపడుతున్నాయి. అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే ఆ క్రెడిట్ అంతా చంద్రబాబుకే దక్కుతుందన్న అసూయ, అక్కసుతోనే అవాస్తవాలతో అమరావతి రెక్కలు విరిసారు. అమరావతి రాజధాని విషయంలో నియంతలు పాలించినా ఇంత కర్కశంగా వ్యవహరించేవారు కాదు. స్వార్ధానికి, కుట్రలకు, కుతంత్రాలకు నిలయంగా మారిన వైసిపి మంత్రులను,నాయకులను ప్రజలు ఉపేక్షించరు. ప్రజాద్రోహులైన స్వార్ధ పాలకుల చేతుల్లో రాష్ట్ర భవితవ్యం అగమ్యగోచరంగామారింది. పాలన చేతకాక మూడురాజధానుల అంశాన్నితెరపైకి తెచ్చి ప్రాంతాల మధ్య విషం పోసి ప్రాంతీయ విద్వేషాలను రగిలించే ప్రయత్నాలను మొదలుపెట్టారు వైసిపి నాయకులు. అటు ఉత్తరాంధ్ర, ఇటు రాయలసీమ, ప్రజలను రెచ్చగొట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. వికేంద్రీ కరణ పేరుతొ అన్ని ప్రాంతాల అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి మంత్రులు, నాయకులు తమ నాలుగున్నరేళ్ల పరిపాలనలో ఉత్తరాంధ్రను ఉద్ధరించింది ఏమిటి? నాలుగేళ్లుగా విశాఖలో అత్యంత విలువైన ప్రభుత్వ భూములను అమ్మేయడం, మిగిలిన భూములు అధికారపక్ష నాయకులు కబ్జా చేయడం తప్ప ఉత్తరాంధ్రకు చేసిన మేలు ఏమిటో తెలియదు. రాజధానిగా అమరావతి పీక నులమడానికే మనసులో ఉన్న కారణాలు బయటికి చెప్పకుండా అభివృద్ధి వికేంద్రీకరణ అంటూ కవరింగ్ ఇస్తున్నారు. విశాఖలో కార్యనిర్వాహక రాజధాని ఏర్పాటు చేస్తే రాయలసీమ ఎలా అభివృద్ధి చెందుతుందో సమాధానం చెప్పగలరా? ఈ వాస్తవాన్ని మరుగుపరచి, ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టడం తేలిక కాబట్టి వైసిపి నాయకులు అందరు ఆ పనిలో ఉన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నాయన్నది నిజమే. ఆరోగ్యం, విద్య, నీటిపారుదల, రవాణా సౌకర్యాల్లో వెనుకబాటు ఉందని, పెద్ద సంఖ్యలో అత్యంత వెనుకబడిన గిరిజనులు (పి.వి.టి.జి) ఈ ప్రాంతంలో ఉన్నారని జీఓలో చెప్పారు. మరి రాయలసీమలోని నిత్య కరువు పీడితమైన ప్రకాశం, పల్నాడు జిల్లాల మాటేమిటి? రక్షిత మంచినీరు కూడా లభించని వెనుక బడిన ఆ పది జిల్లాల అభివృద్ధికి కూడా ఇటు వంటి కార్యాలయాలు ఏర్పాటు చేస్తారా?రాయలసీమ ప్రజల అభివృద్ధి జగన్‌రెడ్డి ప్రభుత్వానికి అవసరం లేదా? వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఈ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని, ప్రోత్సాహకాలు ఇవ్వాలని జీఓలో చెప్పారు. విభజన చట్టంలో రాయలసీమ వెనుకబాటు తనం గురించి ఉమ్మడి ఏడు జిల్లాలకు కేంద్రం అభివృద్ధి ప్యాకేజి ఇస్తుందని నాటి ప్రధాని మన్మోహన్‌సింగ్ పార్లమెంటుకు హామీలిచ్చారు. బుధేల్ ఖండ్ తరహా ప్యాకేజి ఇస్తామని విభజన చట్టంలో పొందుపరిచినా కేంద్ర ప్రభుత్వం అమలు చెయ్యక పోయినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూట్లో రాయి తీయలేని వారు ఏట్లో రాయి తీస్తారా అన్న చందంగా పదవ తారీఖు వచ్చినా ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇవ్వ లేని పెద్దమనిషి వెనుక బడిన ప్రాంతాలను అభివృద్ధి చేస్తానని చెప్పడం వెనుక బడిన ప్రాంతాల ప్రజలను మభ్యపెట్టడమే.

అన్ని ప్రాంతాల అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటున్న వైసిపి మంత్రులు, నాయకులు తమ నాలుగున్నరేళ్ల పరిపాలనలో ఉత్తరాంధ్రను ఉద్ధరించింది ఏమిటి? అన్ని ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉంటే ఉత్తరాంధ్రలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు అయినా పూర్తి చేసి అదనంగా ఒక్క ఎకరానికి అయినా సాగునీరు ఇచ్చారా? కొత్తగా ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? ఒక్క ఉద్యోగం అయినా ఇచ్చారా? ఒక్క రోడ్డు అయినా నిర్మించారా? ఉత్తరాంధ్రాకి కేంద్రం ద్రోహం చేస్తున్నా జగన్ ప్రభుత్వానిది ప్రేక్షక పాత్రే. పెట్రో యూనివర్సిటీ వంటి సంస్థల నిర్మాణం పూర్తి కాలేదు. విశాఖ మెట్రో రైలు అటకెక్కింది. గిరిజన యూనివర్సిటీ అతి గతి లేదు. రైల్వే జోన్ అడ్రస్ లేదు. ఇక ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ ఒక ప్రహసనంగా మిగిలింది. ఉత్తరాంధ్రా అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న విశాఖపట్నం స్టీల్ ప్లాంటును పూర్తిగా అమ్మేస్తూ ఉత్తరాంధ్రా చేస్తున్నా జగన్ నోరు మెదపడం లేదు. ఉత్తరాధ్ర వెనుకబాటుకు ప్రధాన కారణం నిరక్షరాస్యతతో పాటు, గ్రామీణ పేదరికం, ఉపాధి లేమి. వ్యవసాయం లాభసాటిగా మారేలా నీటి ప్రాజెక్టుల నిర్మాణం, ఉపాధి కల్పించే పారిశ్రామికీకరణ అభివృద్ధికి జగన్ ప్రభుత్వం నాలుగున్నరేళ్లుగా చేసింది ఏమిటి?

ఉత్తరాంధ్రకు జీవనాడిగా నిలిచే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రకటనలకే పరిమితమైంది తప్ప అంగుళం కూడా ముందుకు కదల లేదు. ఉత్తరాంధ్రలోనే అతి పెద్ద నదిగా ఉన్న వంశధారపై రెండవ దశ నిర్మాణం, మహేంద్ర తనయపై ఆఫ్ షోర్ ప్రాజెక్టు ప్రభుత్వ ప్రాధాన్యతల లిస్టులో ఉన్నా పని మాత్రం ఆ దిశగా ఒక్క అడుగు పడలేదు. వంశధారపై ఆ మధ్య ముఖ్యమంత్రి జగన్ ఒరిస్సా ముఖ్యమంత్రిని కలవడం మినహా పనిలో పురోగతేమీ లేదు. వాస్తవంగా ఈ రెండవ దశ నిర్మాణానికి కేంద్ర ట్రిబ్యునల్ గ్రీన్ సిగల్ ఇచ్చేసింది. అయినా జగన్ ప్రభుత్వం పట్టించుకోలేదు. విజయనగరం జిల్లాలో అనేక సంవత్సరాలుగా పెండింగులో ఉన్న జంఝావతి, తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టులు పడకేశాయి. జిల్లాలోని తోటపల్లి కాలువల నిర్మాణం కూడా చివరి వరకు పూర్తి కాలేదు. ఇలా సాగునీటి ప్రాజెక్టులలో ఈ నాలుగున్నరేళ్ల కాలంలో పురోగతేమీ లేదు. ఉత్తరాంధ్రలో ఉపాధి కల్పించే పారిశ్రామికీకరణ కూడా పడకేసింది, పాదయాత్రలో మూతబడ్డ జూట్ పరిశ్రమను తెరిపిస్తానని జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. జూట్, షుగర్ పరిశ్రమలను తెరిపించక పోగా విశాఖ జిల్లాలోని చిట్టివలస జూట్ మిల్లును పూర్తిగా మూసేసేలా సెటిల్మెంటు చేశారు. నెల్లిమర్ల జూట్ మిల్లు యాజమాన్యం ఆ మధ్య లాకౌట్ విధించింది. ఉత్తరాంధ్రలో వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రధాన రంగమయిన జూట్ పరిశ్రమ నేడు పూర్తిగా చతికిలబడి ఉపాధి కల్పన ఉత్తిత్తి గానే మిగిలిపోయింది. పర్యావరణాన్ని నాశనం చేస్తున్న ఫార్మా, రసాయన పరిశ్రమల నుండి రక్షణకు చర్యలేమీ లేవు. విశాఖకు పరిపాలనా రాజధాని వస్తుందని మభ్యపెట్టి పెద్దఎత్తున విశాఖలోవిలువైన భూములు కబ్జాలు చేశారు. వాల్తేర్ క్లబ్,దసపల్లా భూములు, వెంకోజి పాలెం ఆశ్రమం కబ్జా చేసి 6,116 ఎకరాల పేదల భూములు కబ్జా చేశారు. శ్రీకాకుళం జిల్లా పలాసలో కిడ్నీ వ్యాధి సూపర్ స్పెషాలటీ ఆసుపత్రికి స్వయంగా ముఖ్యమంత్రే 2019 లోనే శంకుస్థాపన చేసినా నేటికీ పునాది దశ దాటి ముందుకు వెళ్లలేదు. ప్రతిష్టాత్మక విజయనగరం ఎంఆర్ కాలేజి మూసివేతకు యాజమాన్యానికి సహకరిస్తోంది. గిరిజన ప్రాతంలో కలుషిత నీటితో ప్రజల మరణాలు, రహదార్లు లేక నాటు పడవ ప్రమాద మరణాలు, డోలి మోతలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నాలుగున్నరేళ్లలో జగన్ పాలనలో ఉత్తరాంధ్ర మరింత వెనుకబాటులోకే నెట్టబడిందని చెప్పాలి. పాలనలో విఫలమై ప్రజలను సంతృప్తి పరచలేక టక్కు టమారా విద్యలతో విషం పోసి ప్రజల్లో ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే పనిలో పడ్డారు. ఏది ఏమైనా జగన్ రెడ్డి రాష్ట్రం ఏమై పోయినా పర్వాలేదు నాకు అధికారమే పరమావధి అనే ధోరణి ఇప్పటికైనా విడనాడాలి. రాష్ట్రాన్నిప్రజలను కాపాడే ప్రభుత్వాలను ఎన్నుకోవడంలో ప్రజలు వేసిన తప్పటడుగులే నేడు వారికి శాపంగా మారాయి.



## చంద్రబాబు అక్రమ అరెస్టు దారుణం

**- టీడీపీ సీనియర్ నేత ఓబుళపురం రాజశేఖర్**

విజయవాడ (అమరావతి): రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతుందని, జైలులో చంద్రబాబుకి సరైన వైద్య సదుపాయాలు అందించాలని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్న ఈ సమయంలో బద్వేలు రాజకీయం గురించి మాట్లాడడానికి చింతిస్తూ బద్వేలు టీడీపీ అసెంబ్లీ టికెట్ ఎవరికో ఖరారైనట్లుగా జరుగుతున్న ప్రచారం గురించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ ని, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుని వ్యక్తిగతంగా కలిసి చర్చించడం జరిగిందని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. చంద్రబాబు జైలు నుంచి వచ్చిన అనంతరం టికెట్ ఖరారు చేస్తారని తెలియజేశారు.

# చంద్రబాబు ప్రాణాలతో జగన్ చెలగాటం

**పగబట్టిన పాములాగా జగన్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాడు**

**చంద్రబాబుకు ఏమైనా జరిగితే జగన్ దే బాధ్యత**

**హెచ్చరించిన టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్**

అద్దంకి (చైతన్యరథం): చంద్రబాబు ప్రాణాలతో జగన్ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, పగబట్టిన పాములాగా జగన్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నాడని టీడీపీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసుల్లో చంద్రబాబును అన్యాయంగా ఇరికించి జైల్లో పెట్టి సరైన వైద్యచికిత్స అందించకుండా కక్ష సాధించడం సైకోచర్య అని, మొక్కుబడి పరీక్షలతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం జగన్ పగ-ప్రతీకారాలకు పరాకాష్ట అని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఏద్కెనా జరిగితే సీఎం జగన్ రెడ్డిదే బాధ్యత అని, ఆయన ఆరోగ్య పరిస్థితులపై డాక్టర్లు కాకుండా డిప్యూటీ సూపరింటెండెంట్ ఎలా రిపోర్టు ఇస్తారని




ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడి ఆరోగ్యం బాగోలేకనే చర్మంపై దద్దుర్లు, అలర్జీ వచ్చిందని, చంద్రబాబు ఆరోగ్యంపై మొదటి నుండీ ప్రభుత్వం, అధికారులు తప్పుడు సమాచారం ఇస్తున్నారని మండిపడ్డారు. జైలులో చంద్రబాబు ఉండే గది, అక్కడి పరిసర ప్రాంతం సరిగా లేకపోవడం కారణంగా అనారోగ్య సమస్య తలెత్తిందని, ఓవర్ హెడ్ ట్యాంక్ కు బోరు నీళ్లు వెళుతున్నాయని, ఆ ట్యాంకు శుభ్రం చేస్తున్నారో లేదో తెలీదని, అలాంటి నీళ్లతో చంద్రబాబు స్నానం చేయాల్సి వస్తోందని... దాని వల్లే ఆయన ఆరోగ్యం క్షీణిస్తోందని, చర్మంపై దద్దుర్లు, అలర్జీ వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆయన 5 కేజీల బరువు తగ్గారని, మరో 2 కేజీలు తగ్గితే కిడ్నీ సమస్య తలెత్తే ప్రమాదం ఉందన్నారు. ఈ విషయంలో స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబును సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చి..కోలుకునేదాకా డాక్టర్ల సమక్షంలో ఉంచాలని డిమాండ్ చేశారు. వైద్యులు చంద్రబాబుకు ఏం మందులు ఇస్తున్నారో కనీసం వ్యక్తిగత డాక్టర్లకు కూడా సమాచారం ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వ్యక్తిగత డాక్టర్లను అనుమతించాలని డిమాండ్ చేశారు. ఒకవైపు ఆయన ఆరోగ్యం దెబ్బతిందని వైద్యులు ఎమర్జెన్సీ రిపోర్టులిచ్చినా మొక్కుబడి పరీక్షలతో కాలక్షేపం చేయడం గర్హనీయం..డీహైడ్రేషన్, దద్దుర్లు, స్కిన్ ఎలర్జీలతో తల్లడిల్లుతున్న చంద్రబాబుపై పగబట్టిన పాములాగా జగన్ ప్రతీకారేచ్ఛతో రగిలిపోవడాన్ని రాష్ట్రం మొత్తం చూస్తోందని ధ్వజమెత్తారు. 74ఏళ్ల వయసులో ఉన్న చంద్రబాబుపై ఈవిధంగా పగబట్టి ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న సైకో జగన్‌కు జనమే బుద్ధి చెబుతారని అన్నారు. చంద్రబాబుకు ఏద్కెనా జరిగితే వైసీపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు.

# సీమకు శాపం జగన్


లింగమనేని శివరామ ప్రసాద్

కృష్ణా గోదావరి నదీ జలాల వినియోగానికి సంబంధించి ఆంధ్రప్రదేశ్‌పై తెలంగాణ నిరంతరం ఒత్తిడి కొనసాగిస్తూనే ఉంది. నదీ జలాల వినియోగానికి సంబంధించి తెలంగాణ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంటే, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అంతర్ రాష్ట్ర నదీ జలాల సమస్య విషయంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కృష్ణా,గోదావరి, వంశధార వంటి మూడు పెద్ద నదుల పరంగా పొరుగు రాష్ట్రాలతో వివాదాలు ఉన్నాయి. నదీ జలాల లభ్యత, వినియోగం, మన రాష్ట్రానికి రావలసిన వాటా వంటి అంశాలపై నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన ఏపి ప్రభుత్వంలో అంతర్‌రాష్ట్ర నదీ జలాల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు. జలవనరుల శాఖలో అంతర్ రాష్ట్ర విభాగాన్ని ఒక అనావశ్యక విభాగంగా పరిగణిస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ ప్రస్తుత ప్రభుత్వానికి తొమ్మిదవ ప్రాధాన్యతలో ఉంది. ఈ తొమ్మిదవ ప్రాధాన్యతలో కూడా అంతర్ రాష్ట్ర విభాగానికి అట్టడుగు ప్రాధాన్యత ఇచ్చారు. తెలంగాణలో ఈ శాఖ ముఖ్యమంత్రి పర్యవేక్షణలో ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో శాఖాపరంగా కనీస పరిజ్ఞానం, అవగాహన లేని జలవనరుల శాఖ మంత్రి అధీనంలో ఉండటం దురదృష్టకరం.

1969లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర సభ్య రాష్ట్రాలుగా కృష్ణా జలాల వివాద ట్రిబ్యునల్ 1(బచావత్) ఏర్పాటైంది. ఈ బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 1976లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 811టిఎంసి కృష్ణా జలాల కేటాయింపు జరిగింది. తరువాత 2004లో ఏర్పాటైన బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కూడా అంతర్ రాష్ట్రీయ నీటి పంపకాలకు సంబంధించి పాత బచావత్ అవార్డుకు రక్షణ కల్పిస్తూ 2013లో ఇచ్చిన తుది తీర్పును పునఃపరిశీలన చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2014లో సుప్రీం కోర్టులో వేసిన రెండవ స్పెషల్ లీవ్ పిటిషన్ ప్రస్తుతం సుప్రీం కోర్టులో పెండింగులో ఉంది.రాష్ట్ర విభజన తరువాత బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ గడువును కేంద్రం పొడిగించింది. 2014 ఆంధ్రప్రదేశ్ పునర్విభజన సమయంలో జల వివాదాలను పరిష్కరించేందుకు కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు, ఏ ప్రాజెక్టుకు ఎంత నీటి కేటాయింపులు ఉన్నాయో కూడా నోటిఫై చేశారు. రెండు రాష్ట్రాల మధ్య జల వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖామంత్రి అధ్యక్షతన అపెక్స్ కౌన్సిల్ ఏర్పాటు చేశారు. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాలను విభజన చట్టం సెక్షన్ 89 ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పంపిణీపై 2016 అక్టోబర్ 19 నుండి ఇప్పటి వరకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ విచారిస్తోంది. 2015 జూన్‌లో కృష్ణా నదీ యాజమాన్య బోర్డ్ సమక్షంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బచావత్ కేటాయించిన 811 టిఎంసిల లో ఏపి 512 టిఎంసి, తెలం గాణా 299 టిఎంసి వాడుకు నేలా ఇరు తెలుగు రాష్ట్రాల అధికారులు అంగీకరించి ఓ ప్పందం చేసుకు న్నారు. కానీ కృష్ణా బేసిన్‌లోని తమ ప్రాజెక్టు లను కెఆర్ ఎంబి అధీనంలోకి ఇవ్వకుండా ఇష్టానుసారం నీటిని వాడుకుంటూ గత తొమ్మిదేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం వివాదాస్పదంగా వ్యవహ రిస్తూనే ఉంది. విభజన చట్టం ప్రకారం వాటాలు నిర్ణయించే ట్రిబ్యునల్ విచారణ కొనసాగుతూనే ఉంది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగిం చాలని తెలంగాణ వ్యూహం. ఇటు వంటి పరిస్థితిలో రాష్ట్ర ప్రయోజనాలు కాపాడటం కోసం సత్వర నిర్ణ యాలు తీసుకుని తెలంగాణ అక్ర మాలు, అతిక్రమణలు అపెక్స్ కౌన్సిల్ దృష్టికి పదేపదే తెలియచేయడం, అక్కడ పరిష్కారం లభించకపోతే సుప్రీం కోర్టులో న్యాయ పోరాటం చేయాల్సిన జగన్మోహన రెడ్డి ప్రభుత్వం నిష్క్రియాపరత్వం రాష్ట్ర ప్రయోజనాలకు శాపంగా మారింది.

ఈనెల 4వ తేదీన జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అపెక్స్ కౌన్సిల్లో ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకం కోసం కొత్త ట్రిబ్యునల్ వేయాలన్న కేసీఆర్ డిమాండ్ మేరకు బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు తెలుగు రాష్ట్రాల నదీ జలాల పంపకాల బాధ్యతను అప్పగించామని కేంద్రం క్యాబినెట్ నోట్ లో పేర్కొంది. వెంటనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీ చేయడానికి, ప్రాజెక్టుల వారీగా ఏపి, తెలంగాణ రాష్ట్రాల నీటి కేటాయింపులు నిర్వహించేలా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు అధికారం కల్పిస్తూ అక్టోబర్ 6, 2023 న కేంద్ర గెజిట్ ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఆసమయంలో ఢిల్లీలోనే ఉన్న ముఖ్యమంత్రి జగన్మోహన రెడ్డి దానివలన రాష్ట్రానికి జరిగే అన్యాయాన్ని కేంద్రానికి వివరించి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేయకుండా, మొక్కుబడిగా లేఖ రాసి ఊరుకున్న ఉదాసీన వైఖరి రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని నిపుణుల అభిప్రాయం. కృష్ణా నదీ జలాల వినియోగంపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్‌కు అధికారం ఇస్తూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో రాయలసీమకు శాశ్వత ఉరితాడుగా మారబోతున్నది. ఈ జి.ఓ.లోని రెండు కీలకమైన ప్రతిపాదనల్లో (టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్) మొదటిది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు బచావత్ కేటాయించిన 811 టిఎంసిలు మరియు దీనికి అదనంగా బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులపై పునఃసమీక్ష చేసి రెండు తెలుగు రాష్ట్రాలకు పంచడానికి అనుమతించడం, రెండవది గోదావరి జలాలను పోల వరం ద్వారా కృష్ణానదికి మళ్ళించుకొని వినియోగించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అదా అయ్యే కృష్ణాజలాలను రెండు తెలుగు రాష్ట్రాలకు పంచడానికి వీలు కల్పించడం. గతంలో బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారిగా పంపకం చేసిన నీటి కేటాయింపులను ప్రామాణికంగా తీసుకుని ఏ రాష్ట్రం లో నీటిని అ రాష్ట్ర హక్కుగా టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు ఇచ్చారు. ఇప్పుడు దీనిలో మొదటి టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌కు సంబంధించి మార్పు చేస్తూ కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ను కేంద్రం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు ఇచ్చింది. బచావత్ ట్రిబ్యునల్ తీర్పును మార్చడానికి వీల్లేదని జల చట్టాలు, కోర్టులు చెబుతుంటే, బచావత్ కేటాయించిన 811 టీఎంసీలను పునఃపంపిణీ చేసే హక్కు, అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిది? అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం 1956 ప్రకారం నీటి పంపకం తిరగతోడాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుంటే కేవలం రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కాకుండా కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలన్న నియమాన్ని కూడా లెక్కచేయక జి.ఓ విడుదల చేసినా ఏపి ప్రభుత్వం నుండి ప్రతిఘటన నామమాత్రం. ఇక రెండవది - పోలవరం ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్రం అనుమతించిందనే షరతులకు లోబడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. ఈ చట్టం ద్వారా పోలవరం ద్వారా అదా అయ్యే జలాలు ఆంధ్రప్రదేశ్ లో నిర్మాణంలో ఉన్న తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల హక్కు పోలవరం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించడం వలన అదా అయ్యే 80 టిఎంసి కృష్ణా జలాలలో గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు కర్ణాటక, మహారాష్ట్రలకు 35 టిఎంసి పోగా మిగిలే కృష్ణా జలాలు 45 టిఎంసిలు. కాని ఈ నీటి వాటాను కూడా కలుపుకుని కేసీఆర్ ప్రభుత్వం 45 టీఎంసీలను పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు కేటాయిస్తూ దుర్మార్గంగా జీఓ జారీచేసినా జగన్ ప్రభుత్వం నుండి ప్రతిఘటన లేదు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన జి.వో ప్రకారం తెలంగాణకు 22.5 టిఎంసి నీరు కేటాయింపులు చేస్తే మిగిలేది 22.5 టిఎంసిలు మాత్రమే. గతంలో కృష్ణా డెల్టా ఆధునీకరణ చేస్తే 29టిఎంసిలు మిగులు ఉంటుందని అంచనా వేసి తెలంగాణాలో ఉన్న భీమా ప్రాజెక్టుకు 20 టిఎంసి, పులిచింతల రిజర్వాయర్ నీటి ఆవిరికి 9టిఎంసి కేటాయింపులు చేసారు. భీమా ప్రాజెక్టుకు, పులిచింతల నీటి ఆవిరికి కేటాయింపులు పోతే మిగులు లేకపోగా ఉన్న నీరు కూడా (-6.5 టిఎంసి) పోతున్న పరిస్థితి. ఈ విధంగా పోలవరం ప్రాజెక్టు ద్వారా అదా అయ్యే 80 టిఎంసి కృష్ణా జలాలు శ్రీశైలం రిజర్వాయర్ లోనికి రాకముందే వినియోగంచుకోవడం వలన శ్రీశైలం రిజర్వాయర్ నీటి మట్టం పెరగకపోవడంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు నీరు లభించే రోజులు గణనీయంగా పడిపోయి రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుంది.

తన చేతకాని తనంతో జగన్ రాష్ట్రంలోని ప్రాజెక్టులు అన్నింటిని కేంద్రం చేతుల్లో పెట్టారు. కేంద్ర ప్రభుత్వ గెజిట్ వలన శ్రీశైలం ఎగువన సిద్ధులు, ఎపెక్స్ కౌన్సిల్, కేఆర్ఎంబి అనుమతులు లేకుండా పక్క రాష్ట్రాలు నిర్మించిన, నిర్మిస్తున్న ప్రాజెక్టులన్నీ సక్రమమైపోతాయి. శ్రీశైలం దిగువన నికర కృష్ణా జలాల కేటాయింపు ఉన్నా కూడా నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువల క్రింద ఉన్న 15 లక్షల ఎకరాలు, తెలుగు గంగ, హంద్రీ నీవా, గాలేరు, నగరి, వెలుగొండ ప్రాజెక్టులతో కలిపి మొత్తం 30 లక్షల ఎకరాలు నీటి లభ్యత లేక బీడువారే ప్రమాదం ఉంది. కృష్ణాలోని మిగులు జలాలపై హక్కు కోరబోమని బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కు లేఖ ఇచ్చి బచావత్ కమిషన్ మన రాష్ట్రానికి కల్పించిన హక్కుల్ని నాడు వై.ఎస్.ఆర్ ప్రభుత్వం తాకట్టు పెడితే, నేడు బచావత్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునళ్లు ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెరిసగం పంచాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కుయుక్తులకు అనుగుణంగా జరుగుతున్న ప్రయత్నాల పట్ల ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉదారత రాష్ట్ర నీటి హక్కులకు శరాఘాతంగా, రాయలసీమకు ద్రోహంగా మారింది. ఇప్పటికైనా జగన్మోహన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి కృష్ణాజలాలపై ఐదు కేసులు సుప్రీం కోర్టులో విచారణలో ఉన్న సమయంలో న్యాయ సూత్రాలకు విరుద్ధంగా కృష్ణా జలాల పునఃపంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వం మరో ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేయడాన్ని సుప్రీం కోర్టులో సవాలు చేసి ట్రిబ్యునల్ నియామకం రద్దు కోసం పోరాటం చేయాలి. అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకుని రాష్ట్ర ప్రయోజనాలను కాపాడకపోతే రాష్ట్రానికి, మరీ ముఖ్యంగా రాయలసీమకు తీరని ద్రోహం చేశారనే అపనిందను జగన్మోహన రెడ్డి భరించక తప్పదు.

## చంద్రబాబుకు మద్దతుగా మాలియాలో ఎన్ఆర్ఐ టీడీపీ నేతల జలదీక్ష

### అధినేత ఆరోగ్యం ఆవేదన... వ్యక్తిగత వైద్య బృందానికి జైల్లోకి అనుమతించాలని డిమాండ్



మాలియా కువైట్ (చైతన్యరథం): 73 సంవత్సరాల వయస్సులో ఉన్న వ్యక్తిని ఏ తప్పు చేయని 45సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబును తమ రాజకీయ మనుగడ కోసం అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం సిగ్గుచేటు అని గల్ఫ్ ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు వెంకట్ కోడూరి, ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ప్రధాన కార్యదర్శి మల్లి మరోతు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ శుక్రవారం మాలియా ప్రాంతంలో పలువురు ఎన్ఆర్ఐలతో కలిసి వారు జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ... చంద్రబాబుపై భారీ కుట్ర జరుగుతోందని, అధికారులు సైతం చంద్రబాబు పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. చంద్రబాబుకు స్కిన్ ప్రాబ్లం ఉందని తెలిసి కూడా వేడినీళ్లు ఇవ్వడం లేదని, ఆయన ఆరోగ్యం ఉండకూడదనే ఇవన్నీ చేస్తున్నారని అన్నారు. జైలులో ఎండ తీవ్రత కారణంగా చంద్రబాబు డీహైడ్రేషన్ సమస్య వల్ల చర్మంపై దద్దుర్లు వచ్చాయని ఆరోగ్యం క్షీణిస్తే, అనేక అనారోగ్య సమస్యలతో ఆయన బాధపడుతుంటే ఈ ప్రభుత్వం కనీస వైద్యసేవలు కూడా అందించకుండా కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. చర్మసంబంధిత సమస్యలు తలెత్తి చంద్రబాబు ఇబ్బందిపడుతుంటే, సాదాసీదా చర్మవైద్యుల్ని ఆయన వద్దకు పంపించి ఏవో మందులిచ్చే ప్రయత్నం చేసి ప్రభుత్వం చేతులు దులుపుకోవడం ఎంత మాత్రం సరైన పద్ధతి కాదన్నారు. తప్పుడు కేసులో చంద్రబాబుని జైలుకు పంపి, 34రోజులు అవుతున్నా, న్యాయస్థానాల్లో ఎలాంటి ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. ప్రభుత్వం వెంటనే చంద్రబాబు ఆరోగ్యపరిస్థితిపై దృష్టి పెట్టి, ఆయన గురించి బాగా తెలిసిన ఆయన వ్యక్తిగత వైద్యబృందాన్ని జైల్లోకి అనుమతించి, వారితో ఆయనకు వైద్యపరీక్షలు నిర్వహించాలన్నారు. వారి సూచనలు, సలహాల ప్రకారమే ఆయనకు వైద్యసేవలు అందేలా చూడాలని, వారు సూచించిన మందులనే వాడాలని డిమాండ్ చేశారు. అక్రమ అరెస్ట్ చేసిన రోజు అ అరెస్ట్‌లో పాల్గొన్న అధికారుల కాల్ లిస్టులు వెంటనే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఒక పక్కా ప్రణాళిక ప్రకారం జరుగుతున్న ఈ తంతును ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన వైసీపీ నీ బంగాళా ఖాతంలో కలపడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ములకల సుబ్బరాయుడు, బీపీ పెంచలయ్య, పత్తి సుబ్బరాయుడు,డాక్టర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కుదరవల్లి కృష్ణ చైతన్య, జనసేన నాయకులు, హరి రాయల్,జిలకర మురళి,గాంగరాపు చంద్రశేఖర్, అలీ ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్ కోలపనేని రమేష్,ముస్తాక్ ఖాన్, నరసింహులు, హేమంత్ రాయల్, మల్లిసెటి రవి, శ్రీను, కరీముల్లా పాల్గొన్నారు.

## చంద్రబాబుకు ఎలాంటి హాని జరిగినా ప్రభుత్వానిదే భాధ్యత

### నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లాలో రాజకీయ వేధింపులు ఎక్కువైపోయాయని, చెడు సంప్రదాయాలకు వైసీపీ ప్రభుత్వం స్వస్తి పలకాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... టీడీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు కప్పిర శ్రీనివాసులు దంపతులకు ప్రాణహాని ఉందని, ఆయన ఇంటి ముందు అజ్ఞాత వ్యక్తులు సంచారిస్తున్నారు. గంజాయి అమ్ముతున్నాడంటూ కల్పితాలు సృష్టిస్తున్నారు. జిల్లా పోలీస్ అధికారులు చొరవ తీసుకోవాలి. గతంలో అనం వెంకటరమణ రెడ్డి చెప్పినా వినకపోవడంతో దాడి చేశారు. కప్పిర శ్రీనివాసులు వెంట నెల్లూరు జిల్లా టీడీపీ మొత్తం ఉంది. ఎలాంటి హాని జరిగినా దానికి ప్రభుత్వానిదే భాధ్యత. అక్రమ కేసులు పెట్టాలని పోలీసులు చూస్తే కోర్టు మెట్లు ఎక్కుతాం. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు వెళతామని హెచ్చరించారు.

# చంద్రబాబుకు తక్షణమే వైద్య సహాయం అవసరం

## వ్యక్తిగత వైద్య బృందానికి జైలులోకి అనుమతించాలి - మీడియా సమావేశంలో డిమాండ్ చేసిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి (చైతన్యరథం): గడిచిన 34 రోజుల నుంచి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతినే విధంగా జైలు పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయని సత్తెనపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ , మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన వసతులు లేకుండా, కనీసం శుభ్రత లేని పరిసరాల మధ్య దోమలు అధికంగా ఉన్న చోట చంద్రబాబును ఉంచారని, ఈ వయసులో చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిని పరిగణనలోకి తీసుకోకుండా ఈ ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాల్పడడం చాలా దారుణమన్నారు. శుక్రవారం సత్తెనపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... చర్మ సంబంధిత అలర్జీలతో చంద్రబాబు బాధపడుతున్నారని నివేదికలు వచ్చాయని, రాష్ట్ర ప్రభుత్వ రాజకీయ ప్రతీకార చర్య కారణంగా రిమాండ్లో ఉన్న చంద్రబాబు పట్ల వ్యవహరిస్తున్న తీరు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోందన్నారు. ఆయన ఇప్పటికే 5 కిలోల బరువు తగ్గినట్లు తమకు తెలిసిందని, గణనీయంగా బరువు తగ్గినట్లు రిపోర్టుల ద్వారా తెలుస్తోందన్నారు. చంద్రబాబు ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ఆయన కిడ్నీలపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడేందుకు అవకాశం ఉందన్నారు. చంద్రబాబుకు తక్షణమే వైద్య సహాయం అవసరం అని సూచిస్తున్నాయి. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని చంద్రబాబుకు మెరుగైన వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కన్నాలక్ష్మీనారాయణ కోరారు.



# రాష్ట్రంలో దొంగ ఓట్లు, బోగస్ ఓట్లకు వైసీపీ రోల్ మోడల్

- చంద్రగిరిలో కక్షపూరిత రాజకీయాలు చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి
- హత్యకు గురైన మహమ్మద్ రఫీ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుంది
- మాజీ శాసనమండలి ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్



తిరుపతి చైతన్యరథం: రాష్ట్రంలో దొంగ ఓట్లు, బోగస్ ఓట్లు నమోదుకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి రోల్ మోడల్‌గా నిలుస్తున్నారని, మాజీ ఎమ్మెల్సీ, మాజీ శాసనమండలి ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్ ఆరోపించారు. రామచంద్రాపురం మండలం, బొప్పరాజుపల్లెలో హత్యకు గురైన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యులను ఇన్‌ఛార్జ్ పులివర్తి నానితో కలిసి పరామర్శించారు. యథా రాజా తథా ప్రజా అనేది పాత సామెత అని, ఇప్పుడు యథా నాయకుడు తథా కార్యకర్తలు అన్నట్లు పరిస్థితి నెలకొందని మాజీ శాసనమండలి ఛైర్మన్ మహమ్మద్ షరీఫ్ అన్నారు. శుక్రవారం పులివర్తి నానితో కలిసి బొప్పరాజు పల్లిలో హత్యకు గురైన మహమ్మద్ రఫీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మహమ్మద్ షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు. ప్రశ్నించిన ఏ వర్గాన్ని వదలకుండా దాడులు చేస్తున్నారు. బొప్పరాజుపల్లికి టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ రఫీని కొట్టి చంపడం కక్షసాధింపులో భాగమేనని షరీఫ్ అన్నారు. మహమ్మద్ రఫీ గతంలో కో ఆప్షన్ సభ్యుడిగా, గ్రామ కమిటీ అధ్యక్షుడుగా పార్టీకి ఎనలేని సేవలందించారు. పాత కక్షలను దృష్టిలో ఉంచుకున్న వైసీపీ నేతలు ఖాదర్ వలీ, సిద్దిక్‌లు మహమ్మద్‌ను చంపేశారన్నారు. ఇటువంటి ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్న షరీఫ్ దీనికి అధికార పార్టీ బాధ్యత వహించాలన్నారు. మహమ్మద్ రఫీ గాయపడినప్పటి నుంచి అంత్యక్రియలు పూర్తి అయ్యేవరకు పులివర్తి నాని అండగా ఉన్నారన్నారు. మహమ్మద్ రఫీ పిల్లలు చదువులకు పార్టీ బాధ్యత తీసుకుంటుందని, పార్టీ అధికారంలోకి వస్తే ఆయన భార్యను ఉద్యోగం కల్పించి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ ఘటనలను ప్రజలు గమనించాలని, మళ్లీ ఇటువంటి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు. చంద్రబాబు లాంటి వ్యక్తినే ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా 34రోజులుగా జైల్లో పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నూటికి నూరు శాతం న్యాయం గెలుస్తుంది.. జడ్జీలకు జరిగిన అన్యాయం గురించి తెలిసి ఉంటుందని భావిస్తున్నాను. క్వాష్ పిటిషన్ ద్వారా చంద్రబాబుకు కేసులో ఉపసమనం దక్కుతుందని ఆశిస్తున్నామని షరీఫ్ వెల్లడించారు.

### జనసేన నాయకులతో కో ఆర్డినేషన్ కమిటీ

జనసేన పార్టీతో కలిసి పోటీ చేయాలని అనుకుంటున్నామని, ఐదుగురు జనసేన నేతలతో కలిసి టీడీపీ కోఆర్డినేషన్ కమిటీ వేసుకున్నామని మొత్తం 10 మంది సభ్యుల కమిటీ ఉమ్మడి కార్యాచరణ రూపొందిస్తుందన్నారు. చంద్రబాబు జైలు నుంచి వచ్చిన అనంతరం ఏ స్థానంలో ఎవరు పోటీ చేయాలనే అంశాన్ని కమిటీ ఆధారంగా నిర్ణయిస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. లోకేష్ యువగళం పాదయాత్ర, చంద్రబాబు సభలకు వస్తున్న జనాదరణ చూసి భయపడి బెంబేలెత్తిపోయారు. వీళ్లను ప్రజల్లో తిరగనివ్వకుండా నియంత్రించడానికి కేసులు పెట్టి ఆపారు. అయితే ఎక్కడా తిరగకుండానే టీడీపీకి సానుభూతి 5 నుంచి 10శాతం పెరిగిందన్నారు. దీంతో భయం పట్టుకున్న వైసీపీ చాలాకాలంగా టీడీపీ సానుభూతి పరుల ఓట్లు ఏవిధంగా తొలగించాలని, దొంగ ఓట్లు ఏవిధంగా చేర్చాలని ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. దొంగ ఓట్లు, బోగస్ ఓట్లుకు ఇక్కడి ఎమ్మెల్యే రోల్ మోడల్ గా నిలుస్తున్నారన్నారు. చంద్రగిరిలో 36వేల ఓట్లు చేర్చాలని చూస్తున్నారంటే ఏ విధంగా గెలవాలని చూస్తున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఓటరు జాబితాలో అర్హత కలిగిన ఓటర్లును తొలగించకుండా గ్రామ, మండల స్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్స్ కమీషన్ కు ఫిర్యాదు చేస్తున్నాం.. కమీషన్ కూడా సరైన విధంగా స్పందిస్తుందని చెప్పారు. ఓటరు లిస్టు ద్వారా గెలవాలని చూస్తున్న వారి ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తామన్నారు.

# చంద్రబాబుకు మెరుగైన వైద్యం అందించాలి

## నంద్యాలలో చంద్రబాబుకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ



నంద్యాల (చైతన్యరథం): చంద్రబాబునాయుడుకు మెరుగైన వైద్యం అందిచాలని ,జైలు అధికారుల నిర్లక్ష్యంతో తీవ్ర అనారోగ్యానికి గురి అవుతున్న చంద్రబాబుని వెంటనే హాస్పిటల్లో చేర్పించి సరైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ... నంద్యాలలో ఖలీల్ థియేటర్ వద్ద మాజీ మంత్రి ఎన్ ఎమ్ డీ ఫరూక్, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్ నిరసన కార్యక్రమంలో భాగంగా కొవ్వొతులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమంలో భాగంగా భూమా బ్రహ్మానంద రెడ్డి, ఫరూక్, మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ.... చేయని నేరానికి జైల్లో పెట్టి 34రోజులుగా మాజీ సీఎం చంద్రబాబు ఆరోగ్యాన్ని ఎంత దెబ్బతీశారో వైద్యులిచ్చిన ఎమర్జెన్సీ మెడికల్ రిపోర్టే సాక్ష్యమని, చంద్రబాబు 5 కిలోలు బరువు తగ్గితే వాస్తవాలు ఎందుకు బయటికి చెప్పడం లేదన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న జైళ్ళ శాఖ అధికారులు హెల్త్ బులెటిన్ ను ఎందుకు పక్కదారి పట్టిస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు ఆరోగ్యం దెబ్బతీసే కుట్ర జరుగుతుందని, జైల్లో ఆయన ఆరోగ్యం క్షిణిస్తే దానికి బాధ్యత ఎవరు వహిస్తారని నిలదీశారు. ఇప్పటికైనా జగన్‌రెడ్డి కుట్ర రాజకీయాలు మని చంద్రబాబును ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకోవాలని, అన్నింటికీ ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. పక్కా సాక్షాలతో పట్టుబడ్డ వారు బెయిల్స్ తీసుకొని బయట తిరుగుతున్నారు. ఏ అవినీతి చేయని నిప్పులాంటి చంద్రబాబుని అక్రమంగా జైల్లో నిర్బంధించారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి వ్యవస్థలను ఎంతలా మేనేజ్ చేస్తున్నారో చెప్పేందుకు ఇదే నిదర్శనమని, అవినీతి మచ్చలేని చంద్రబాబుకు మనందరం మద్దతుగా నిలుద్దామన్నారు. సైకో జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనను ఎండగడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షుడు మనియార్ ఖలీల్,ముడియం కొండా రెడ్డి,కౌన్సిలర్ మహబూబ్ వలి,రాష్ట్ర కార్యదర్శి జిల్లెల శ్రీరాములు,మారం వినయ్, మంచాల భాస్కర్ రెడ్డి,రాంపల్లె రామిరెడ్డి,మామిడి నాగరాజు, దూదేకుల దస్తగిరి,మంజుల సుబ్బారాయుడు,మంజుల వెంకట స్వామి, చలపతి, గోవిందు నాయుడు, పల్లె వెంకట సుబ్బయ్య,షైక్ జాకీర్ హుస్సేన్, నంద్యాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## న్యాయమూర్తులారా..

# చంద్రన్న ప్రాణాలను కాపాడండి

- జైల్లో చంద్రబాబు ప్రాణాలకుముప్పు
-టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్




**తిరుపతి (చైతన్యరథం):** అత్యవసరంగా చంద్రన్నకు ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం అందించాలని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు గొల్లనరసింహయాదవ్ తన ఇంటివద్ద మీడియా పత్రికా విలేఖరులతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. రాజమహేంద్రవరం జైలునందున్న మానాయకుడు చంద్రబాబుని అంతం చేయడానికి జగన్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని ఆరోపించారు గడిచిన 35 రోజులుగా జైలునిర్బందంలోవున్నచంద్రన్నకు ఆయన కు ఆరోగ్యరీత్యా స్నానానికి వేడినీళ్ళ కూడా ఇవ్వని జైలుఅధికారులు మరియు వాతావరణ మార్పులవల్ల శరీరంపై దదుర్లు ఏర్పడి ఇంఫెక్షన్ స్థాయికి చేరడం వలన డీహైడ్రేషన్‌తో ఆరోగ్య సమస్యలు తీవ్రమ వడంవల్ల ప్రాణాపాయంవుందని తన ఆవేదనను వెలిబుచ్చారు. వెంటనే బాబు వ్యక్తిగత వైద్య బృందాన్ని జైలువద్దకు పంపి ఆరోగ్య పరీక్షలను నిర్వహించాలని కోరుతూ , అత్యవసరంగా కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని మెరుగైన వైద్యసదుపాయం కొరకు ఎయిమ్స్‌కు తరలించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రప్రభుత్వం పంపిన వైద్యులు చంద్రన్నను పరీక్షించిన పిదవ ఆరోగ్య సమస్యలను మీడియా ముందుకొచ్చి వివరాలు తెలుపడానికి కూడా జైలు అధికారులు ఆంక్షలు విధించడం చూస్తుంటే పెద్దకుట్ర జరుగుతున్నదని ఏదైన జరిగితే మాత్రం పూర్తిబాధ్యత జగన్ రెడ్డిదేనని హెచ్చరించారు.

జగన్ రెడ్డి ఆదేశాల మేరకే పథకంప్రకారం జైలునందే చంద్రన్నను అంతంచేయాలనే పెద్దకుట్ర జరుగుతుందని కావున రాజ్యాంగ పరిరక్షణ అధిపతి అయిన గవర్నర్ చొరవ తీసుకొని రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమపరిపాలనఅక్రమఅరెస్టులు మరియు ప్రతిపక్ష పార్టీనాయకులు తెలుగుదేశంపార్టీ నగరి నియోజకవర్గం ఇన్ చార్జ్ భాను ప్రకాష్ పైహత్యా ప్రయత్నం ,శ్రీకాళహస్తి నియోజకవర్గంఇన్ చార్ బొజ్జల సుధీర్ రెడ్డిపై రేణిగుంటలో జరిగిన దాడి వైసిపి వారేచేసి తిరిగి మాపైనే కేసులుబనాయించి మానవ హక్కుల ఉల్లంఘనలు, కక్షసాధింపుచర్యలపై, కేంద్రానికి నివేదికపంపి జగన్ ప్రభుత్వాన్ని వెంటనే బర్తరఫ్ చేసి శాంతిభద్రతలను ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించి ప్రజలకు న్యాయంచేకూర్చాలని తెలుగుదేశంపార్టీ డిమాండ్ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ కార్యాలయంకార్యదర్శి చేజర్లమనో హరాచారి ,పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తింటాకిరణ్ యాదవ్ ,పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి,పార్లమెంట్ మీడియాకోఆర్డినేటర్ చింతాచెంగయ్య,గిరిధర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. తిరుపతిపార్లమెంట్ కార్యాలయం కార్యదర్శి చేజర్ల మనోహరాచారి ,పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ తింటాకిరణ్ యాదవ్ ,పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి,పార్లమెంట్ మీడియాకోఆర్డినేటర్ చింతాచెంగయ్య,గిరిధర్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## బాబు క్షేమం కోరుతూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు : టీడీపీ నాయకులు

**రాజమండ్రి (చైతన్యరథం) :** టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఆ పార్టీ శ్రేణులు అలుపెరగని పోరాటం చేస్తున్నాయి. చంద్రబాబు అరెస్టు రోజు ఆరంభమైన పోరు నానాటికీ ఉధృతమౌతోంది. చంద్రబాబుపై ప్రభుత్వం కక్ష సాధిస్తోందని, సీఎం జగన్ రాజకీయ కుట్రలకు తెరలేపారని నాయకులు మండిపడుతున్నారు. ముఖ్యమంత్రికి ప్రజలు గుణపాఠం చెప్పేరోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. మండపేట పట్టణంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో పట్టణ టిడిపి నాయకులు చంద్రబాబు క్షేమం కోరుతూ పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి 108 టెంకాయలు కొట్టారు.

ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గాను, 10 సంవత్సరాలు ప్రతిపక్షనాయకుడిగాను పనిచేసినటువంటి నారా చంద్రబాబు నాయుడును రాజమహేంద్ర వరం సెంట్రల్ జైలులో కనీస సదుపాయాలు కల్పించకుండా ఆయన ఆరోగ్యంతో ఈ వైకాపా ప్రభుత్వం ఆటలాడుతుందన్నారు. పెద్దమ్మతల్లి ఆశీసులతో త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని, నిప్పుకు చెదలు పట్టవు అన్న విషయాన్ని వైకాపా నాయకులు గ్రహించాలన్నారు రాంబాబు అన్నారు. ఏ తప్పు చెయ్యకుండా ఆనాడు అడవికి వెళ్ళి రాముడు దేవుడు అయితే ఈనాడు ఏ తప్పు చెయ్యకుండా జైలుకు వెళ్ళిన చంద్రబాబు ప్రజలందరి మనసులలో దేవుడు అయ్యారన్నారు. జగన్ మాత్రం రావణాసురుడు లానే ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని ఆనాడు రావణాసురుడికి పట్టిన గతే ఈయనకు పడుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## బాబుపై తప్పుడు కేసులు బనాయించి శునకానందం పొందుతున్న జగన్



- తుని నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ యనమల దివ్య

**తుని (చైతన్యరథం):** ముమ్మాటికీ రాజకీయ కక్షతోనే చంద్రబాబుపై తప్పుడు కేసులు బనాయిస్తున్న జగన్ రెడ్డి శునకానందం పొందుతున్నారని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ యనమల దివ్య ఆరోపించారు. మీ ఇంటికి కార్యక్రమంలో భాగంగా ఇవాళ తుని మండలం డి.పోలవరంలో పర్యటించారు. తొలుత రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు సర్పంచ్ డాక్టర్ పలక సోమేశ్వరరావు అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ శ్రేణులతో కలిసియనమల దివ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబుతో నేను సంతకాల సేకరణ చేసిన యనమల దివ్య ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించిందని న్యాయపోరాటంలో చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారన్నారు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు మాట్లాడుతూ జైల్లో చంద్రబాబు నాయుడు ఆరోగ్యం క్షీణిస్తుందని ఆందోళన వెలిబుచ్చారు చంద్రబాబుకు ఏమి జరిగినా జగన్ రెడ్డి బాధ్యత వహించవలసిందిగా హెచ్చరించారు అంతకుముందు గ్రామానికి వచ్చిన యనమల దివ్య కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. బాబుతో నేను కరపత్రాలు అందజేసారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావు, సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షుడు అప్పన, రమేష్ ,గాడి రాజబాబు ,మాజీ ఎంపీపీ అంకం రెడ్డి నానబ్బాయి, ఆలమండ రమణ, చింతంనీడి అబ్బాయి, వంగలపూడి బుజ్జి , పోతల రాంబాబు, రామచంద్రరాజు, దంతులూరి శ్రీనివాసరాజు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం - మాలేపాటి

**కావలి (చైతన్యరథం):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలియజేశారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి పత్రికా విలేకరుల సమావేశంలో పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ఆరోగ్యం పట్ల రాజమండ్రి సెంట్రల్ జైలు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. బాబు అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసి కూడా జైలు అధికారులు వైద్యాధికారులకు సమాచారం ఇవ్వకుండా నిరంకుశ విధానాలు అవలంభించటాన్ని ఖండించారు. వైద్యాధికారులు విడుదల చేయాల్సిన హెల్త్ బులిటెన్ ను జైలు సూపరింటెండెంట్ ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. ఒక సాధారణ వ్యక్తికి ఇవ్వవలసిన సౌకర్యాలు కూడా బాబుకి కల్పించటం లేదని, బాబు పట్ల నిర్లక్ష్యం వహిస్తే తెలుగుదేశం కార్యకర్తలు ఊరుకోరని జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు నిద్రపోరని హెచ్చరించారు.
ఈ సమావేశంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ఏగురి



చంద్రశేఖర్, జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొల్లగుంట శ్రీహరి నాయుడు, నియోజకవర్గ లీగల్ సెల్ అధికార ప్రతినిధి గొట్టిపాటి మనోరమ, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట రమేష్, రూరల్ మండలం రైతు విభాగం అధ్యక్షులు పులి సుధాకర్, వార్డ్ ఇన్చార్జిలు శానం హరి, మంచాల ప్రసాద్, ముఖ్య నాయకులు పులిమి భాస్కర్ రెడ్డి, పేరం రవిబాబు, పెనుగొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు జైల్లో ప్రాణహాని ఉంది

- గూడూరి ఎరిక్షన్ బాబు ఆవేదన

**యర్రగొండపాలెం (చైతన్యరథం):** ఎటువంటి అవినీతి జరగని సిల్క్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడును అక్రమంగా ఇరికించి వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేస్తుందని, చంద్రబాబుకు జైల్లో ప్రాణహాని ఉందని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

శుక్రవారం త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో బాబుతో నేను... ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి సిల్క్ డెవలప్మెంట్ కేసులోని వాస్తవాలను ప్రజలకు తెలియ జేసేలా కరపత్రాలు పంపిణీ చేశారు.



చంద్రబాబు అనారోగ్యం దృష్ట్యా ఆయనకు వెంటనే మెరుగైన వైద్యం అందించాలని ఎరిక్షన్ బాబు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## చంద్రబాబు అనారోగ్యం, భద్రతపై రాష్ట్రపతి స్పందించాలి



**- టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో లేఖలు**

నెల్లూరు (చైతన్యరథం): అక్రమ కేసులో రాజమహేంద్రవరం జైలులో ఉన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడి అరోగ్య దృష్ట్యా, భద్రతపై అందోళన వ్యక్తం చేస్తూ టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారత రాష్ట్రపతికి ద్రౌపతి మూర్ముకు లేఖలు రాశారు. శుక్రవారం నెల్లూరు హెడ్ పోస్టాఫీస్ నుంచి పోస్టు చేశారు. జైలులో చంద్రబాబుకు భద్రత లేదని, అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్న చంద్రబాబుకు వెంటనే ఆయన వ్యక్తిగత వైద్యుల ద్వారా తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్కిన్ ఎలర్జీ, డిహైడ్రేషన్‌తో బాధపడుతుంటే జగన్ సర్కార్ పట్టించుకోవడం లేదని అగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి జైల్లో చంద్రబాబు అనారోగ్యంతో బాధ పడుతుంటే వైసీపీ నేతలు సంబరాలు చేసుకుంటున్నారని ధర్మవరం సుబ్బారావు మండిపడ్డారు. 14సంవత్సరాలు పాటు సీఎంగా పనిచేసిన వ్యక్తిపై వైసీపీ ప్రభుత్వం కావాలనే కక్షపూరితంగా అక్రమ కేసులు పెడుతోందన్నారు.

## జగన్ కుట్రల నుంచి

# చంద్రబాబు ప్రాణాలకు రక్షణ కల్పించాలి

**- చంద్రబాబు భద్రతపై గవర్నర్, కేంద్రం జోక్యం చేసుకోవాలి : ప్రత్తిపాటి**

చిలకలూరిపేట (చైతన్యరథం): సీఎం జగన్ కుట్రల నుంచి చంద్రబాబు ప్రాణాలకు రక్షణ కల్పించాలని.. అయన భద్రతపై తక్షణమే గవర్నర్, కేంద్రం జోక్యం చేసుకోవాలని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రాణాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని, సరైన చికిత్స అందించకుండా, కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని ఖండిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. చంద్రబాబు భద్రతపై మొదట్నుంచీ ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నామని, భద్రత అంటే భౌతికపరమైన రక్షణ ఒక్కటే కాదని, ఆరోగ్యం విషయంలో కూడా మాకు మొదట్నుంచీ అభ్యంతరాలు, అందోళనలు ఉన్నాయన్నారు. 3 దఫాలు సీఎంగా పనిచేసిన వ్యక్తి, దేశంలోని అతికొద్దిమంది వీఐపీల్లో ఒకరైన చంద్రబాబు పట్ల ఇలాగేనా ప్రవర్తించేదని అని ప్రత్తిపాటి మండిపడ్డారు. కనీసం ఆయన వయసుకు, ఆరోగ్యానికి కూడా గౌరవం ఇవ్వకుండా అయన కనీస హక్కులను గౌరవించకుండా చంద్రబాబు ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు.



జైలుకు వెళ్లే ముందు 73 ఏళ్ల వయసులోనూ చంద్రబాబు ఎంత ఆరోగ్యంగా ఉన్నారో, ఎంత దృఢంగా ఉన్నారో దేశమంతా చూసిందన్నారు. అలాంటి వ్యక్తి ఈరోజు ఎదుర్కొంటున్న అరోగ్య సమస్యలకు కారణం ప్రభుత్వ కుట్రలు కాక మరేమిటని ప్రశ్నించారు. చంద్రబాబు ఎప్పుడూ తొణకని ఆత్మవిశ్వాసం, ఆరోగ్యంతో కనిపించేవారని అన్నారు. యోగా వంటి కార్యక్రమాలతో మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అన్నింటికంటే వ్యక్తిగత అరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలని తమకు సూచించేవారని తెలిపారు. తనొక్కడే కాదు.. రాష్ట్రం మొత్తం ఆయురారోగ్యాలతో ఉండాలని కలగనే వారని, అలాంటి వ్యక్తి నేడున్న పరిస్థితుల్లో చూస్తుంటే ఏం మాట్లాడాలో అర్థం కావడం లేదన్నారు. పౌరుడిగా ఆయనకు ఉండే ప్రాథమిక హక్కులను కూడా పట్టించుకోకపోవడం దుర్మార్గరంగా కనిపిస్తోంది అన్నారు. ఈ పరిణామాలను చూస్తే మనం ఉన్నది ప్రజాస్వామ్య వ్యవస్థలోనా... తాలబన్ల చెరలోనా అనే అందోళన కలిగిస్తోందన్నారు. చిలకలూరిపేటలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు. జైల్లో చంద్రబాబుకి మేం ఏం రాజభోగాలు అడగట్లేదని.. ఆహారం, మంచి వాతావరణం, భద్రత, ఆరోగ్యకర వాతావరణం, కనీస వసతులు కల్పించాలని కోరుతున్నా ఇవి కూడా అందించట్లేదని, కనీసం స్నానానికి వేడినీళ్లు కూడా ఇవ్వకుండా అయన్ను వేధిస్తున్నారని మండిపడ్డారు. తక్షణం చంద్రబాబు వ్యక్తిగత వైద్య బృందాన్ని అయన వద్దకు అనుమతించాలని.. ఆస్పత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. అసలు ఈ భయాలతోనే మొదట మేం ఆయనకు హౌస్ కస్టడీకి అనుమతించాలని కోరామని.. అప్పుడేమే ఇంటికంటే జైలే సురక్షితం అన్నారని.. ఇప్పుడు అయన ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రత్తిపాటి ఆక్షేపించారు.

## చంద్రబాబుకు మద్దతుగా నెల్లూరులో సంఘీభావ సదస్సు

**: ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా నేడు నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని అమంచర్ల గ్రామంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మెన్ కిలారి వెంకటస్వామి నాయుడు, మాజీ మునిసిపల్ చైర్మెన్ తాళ్ళపాక అనురాధ సంఘీభావ సదస్సు నిర్వహించారు. అత్యంత కష్టకాలంలో ఉన్నా నన్ను, నా వెంట నడిచే నేతలను అధికారపార్టీ వేదిస్తున్నా, బెదిరిస్తున్నా ఒక పట్టుదలతో ఈ కార్యక్రమానికి విచ్చేసిన నా తల్లి, తండ్రి వయస్సు ఉండే వారికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్లలో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ కొన్ని వేల మందికి ఉద్యోగ అవకాశాల కోసం 50 కోట్ల రూపాయల పరిహారం అందించి, 562 ఎకరాలు సేకరించి, ఆమంచర్లలో పారిశ్రామిక సెజ్ ఏర్పాటు చేయాలనుకున్నారని శ్రీధర్ రెడ్డి అన్నారు.

గత నాలుగేళ్లుగా అటవీశాఖ అధికారులు దానిని



వివాదంలోకి నెట్టారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు అధికార పార్టీ శాసనసభ్యుడిగా దివంగత నేత ఆనాటి పరిశ్రమల శాఖామంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సహాయ సహకారాలతో మంత్రుల నుండి అధికారుల వరకు తిరిగాను. కానీ ఫలితం లేదన్నారు. అధికార పార్టీ శాసనసభ్యుడిగా నాలుగేళ్లుగా అన్నిరకాల ప్రయత్నాలు చేశా.

రేపటి రోజున టీడీపీ అధికారంలోకి రాగానే అమంచర్లలో పారిశ్రామికవాడ ఏర్పాటుచేసి, 10వేలమందికి ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం గడిచిన 9 ఏళ్లుగా నిత్యం ప్రజల్లోనే ఉన్నా. పార్టీలకు అతీతంగా ఆమంచర్ల ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకున్నారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ మండల కన్వీనర్ పముజుల ప్రదీప్, క్లస్టర్ ఇంఛార్జీ జలదంకి సుధాకర్, మలినేని వేణు నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, దాసరి అశోక్ నాయుడు, జెడ్పిటిసి కోఆప్షన్ మెంబర్ అల్లాబక్షు, సర్పంచ్ కందుకూరు వెంకటరమణమ్మ, ఎం.పీ.టీ.సీ. సాదినేని హనుమాయమ్మ, నెల్లెం చిరంజీవి నాయుడు, పూనూరు ప్రవీణ్ కుమార్, వేమినేని మురళి, నంబూరు వెంకట రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై భారీ కుట్ర జరుగుతోంది

**- ఆయన ప్రాణాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది**
**- తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలని మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుపై భారీ కుట్ర జరుగుతోందనే అనుమానం కలుగుతోందని, చంద్రబాబు ఆరోగ్యంపై వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు అరోగ్యం విషయంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. స్కిన్ ఎలర్జీ, డిహైడ్రేషన్‌తో బాధపడుతుంటే జగన్ సర్కార్ కనీసం పట్టించుకోవడం లేదని, చంద్రబాబు అనారోగ్యంపై వైసీపీ నేతలు వ్యంగ్యంగా మాట్లాడుతూ వెటకారం చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే చంద్రబాబు ను సూపర్ స్పెషాలిటీ అసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

ఈ మేరకు గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చంద్రబాబు ఆరోగ్యం గురించి జైలు డిప్యూటీ సూపరింటెండెంట్ అధికారి ఇచ్చిన నివేదిక దారుణంగా ఉందని, ఏ రిపోర్టులు చూసి అరోగ్యం బాగుందని బులిటెన్ బయటకు ఇచ్చారో చెప్పాలన్నారు. ఆరోగ్యం బాగోలేకనే చర్మంపై దద్దుర్లు, అలర్జీ వచ్చిందని... చంద్రబాబు ఆరోగ్యంపై మొదటి నుండీ ప్రభుత్వం, అధికారులు తప్పుడు సమాచారం బయటకు ఇస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రాణాలతో వైసీపీ ప్రభుత్వం చెలగాటం అడుతోందని సరైన చికిత్స అందించకుండా... కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యం చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వయసు రీత్యా, ఆరోగ్య రీత్యా, చర్మ సంబంధ రీత్యా తీసుకోవల్సిన జాగ్రత్తలు, సదుపాయాలు ఉద్దేశపూర్వకంగా జైలులో అందనివ్వడం లేదని అరోపించారు. దీర్ఘకాలంగా అయనకున్న చర్మ సంబంధిత సమస్య కారణంగా వేడి నీళ్లు అందించమని కోరారని.. అది పట్టించుకోని ఫలితంగా ఆయన తీవ్ర అస్వస్థతకు గురయ్యారన్నారు. ఇప్పటికి కూడా ఆయనకు సరైన వైద్య చికిత్సలు అందించకుండా జైలులోనే ఉంచారన్నారు. చంద్రబాబు ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే జగన్ ప్రభుత్వం అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## చంద్రబాబు నాయుడు నిర్దోషిగా విడుదల కావాలని

# చిలువూరు మసీదులో మైనార్టీ నాయకులు ప్రార్థనలు

మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో ఉండాలని, నిర్దోషిగా విడుదల కావాలని కోరుతూ మైనార్టీ నాయకులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహ్మద్ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో దుగ్గిరాల మండలం, చిలువూరు గ్రామంలో ఉన్న మసీదులో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వైసీపీ అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా చంద్రబాబు బయటకు రావాలని ముస్లీం పెద్దలతో కలిసి అల్లాను ప్రార్థించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు మహ్మద్ నిజాముద్దీన్ మాట్లాడుతూ ఎటువంటి సంబంధం లేని అక్రమ కేసులు చంద్రబాబు నాయుడును అరెస్టు చేశారని



మండిపడ్డారు. నారా చంద్రబాబు నాయుడు త్వరగా విడుదలై ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని అల్లాహను పార్థించినట్లు తెలిపారు. చంద్రబాబుపై కక్షసాధింపునకు పాల్పడుతున్న ఈ దుర్మార్గపు రాక్షస పాలనను రాష్ట్ర ప్రజలు అంతమొందించాలని పేర్కొన్నారు.

ఈ పార్థనలలో నియోజకవర్గ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ నాగుల్ మీరా, మంగళగిరి పట్టణ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, చిలువూరు గ్రామ నాయకులు, కార్యకర్తలు, ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

# ఫ్యాక్షన్ మనస్తత్వంతో కుట్రలు చేస్తున్న జగన్

- రాజమండ్రిలో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్ రెడ్డి బాధ్యత వహించాలి
- టీడీపీ నేత ఎం.ఎస్.రాజు చేపట్టిన సైకిల్ యాత్రను ప్రారంభించిన పరిటాల సునీత



అనంతపురం (చైతన్యరథం) : ఫ్యాక్షన్ నేపథ్యం ఉన్న సీఎం జగన్ అదే తరహాలో టీడీపీ అధినేత చంద్రబాబుపై కుట్రలు పన్నుతున్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణకై టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు చేపట్టిన సైకిల్ యాత్రను ఆమె మాజీమంత్రి కాల్వ శ్రీనివాసులుతో కలిసి ప్రారంభించారు అనంతపురం అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ కార్యక్రమం జరిగింది. ఈ యాత్రను ప్రారంభించిన అనంతరం పరిటాల సునీత మాట్లాడుతూ... అనంతపురం నుంచి అమరావతి వరకు సైకిల్ యాత్ర చేపట్టడం మంచి నిర్ణయమని రాజుకి తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. మార్గ మధ్యలో మరొకసారి కలిసి ఆయనకు సంఘీభావం తెలుపుతామని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలులో ఉంచారని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అన్నదే లేకుండా పోయిందని అన్నారు. చంద్రబాబు అరెస్టుపై రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని ఆయన క్షేమంగా బయటికి రావాలని ప్రతి గుండె ప్రార్థిస్తోందని అన్నారు. నిన్నటి నుంచి ఆయన ఆరోగ్యం సరిగా లేదని ఇలాంటి పరిస్థితుల్లో సరైన వైద్యం కూడా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జైలులో వివిధ రకాల వ్యక్తులు ఉన్నారని వారి నుంచే ఆయన భద్రతకు ముప్పు పొంచి ఉందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబుకు ఏదైనా జరిగితే జగన్ రెడ్డి కచ్చితంగా బాధ్యత వహించాలన్నారు. ఇప్పటికైనా ఫ్యాక్షన్ స్వభావాన్ని వీడి చంద్రబాబుకు సరైన వైద్యం అందించాలని పరిటాల సునీత డిమాండ్ చేశారు.

## అక్రమ కేసులో ఇరికించి శునకానందం పొందుతున్న వైసీపీ

- చంద్రబాబుకు జైల్లో ఏం జరిగినా ప్రభుత్వం బాధ్యత వహించాల్సిందే : ఎం.ఎం. కొండయ్య



చీరాల (చైతన్యరథం): సిల్క్ డెవలప్మెంట్ కేసులో టీడీపీ అధినేత నారా చంద్ర బాబు నాయు డు పై అక్ర మంగా కేసులో ఇరి కించి ప్రభుత్వం శునకానందం పొందుతుందని, రాజమహేంద్రవరం జైలులో ఉన్న చంద్రబాబు అధిక ఉష్ణోగ్రతల కారణంగా స్కిన్ అలర్జీతో ఇబ్బందులు పడుతున్నారని వ్యక్తిగత వైద్యుల పర్యవేక్షణలో చంద్రబాబుకు వైద్యం అందించాలని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ ఎం.ఎం. కొండయ్య డిమాండ్ చేశారు. సిల్క్ డెవలప్మెంట్ లో చోటు చేసుకున్న వాస్తవాలను ప్రజలకు వివరించేందుకు చేపట్టిన బాబుతో నేను ఇంటింటికి కరపత్రాల పంపిణీ కార్యక్రమం పట్టణంలో టీడీపీ శ్రేణులతో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణాపురం గ్రామ పార్టీ నాయకులు, అందే మేక శ్యాములు, అజయ్ కుమార్, ఎస్.కె బాబు, ఎడ్లపల్లి సురేష్ కుమార్, వరసయ్య, చీరాల నియోజక వర్గ నాయకులు నాసిక వీరభద్రయ్య, గజవల్లి శ్రీనివాసరావు, ప్రభాస్, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షిర్డీలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ శ్రేణులు



ఉదయగిరి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో విడుదల కావాలని కోరుకుం టూ.. ఉదయగిరి నియోజక వర్గ టీడీపీ పార్టీ శ్రేణులు మహారాష్ట్రలోని ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రమైన షిర్డీలో సాయి బాబా మందిరం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆదేశాల మేరకు దావులకొల్లు సర్పంచ్ పూసాల వెంగప నాయుడు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు షిర్డీ వెళ్లి సాయిబాబాను దర్శించుకొని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ త్వరగా ఆయురారోగ్యాలతో విడుదల కావాలని తిరిగి ముఖ్యమంత్రి కావాలని బొల్లినేని వెంకట రామారావు ఎమ్మెల్యే కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## గండి బాబ్జీ ఆధ్వర్యంలో 'బాబుతో నేను' డోర్ టూ డోర్ కార్యక్రమం



విశాఖపట్నం దక్షిణ (చైతన్యరథం) : నియోజకవర్గం 30వ వార్డు కొత్త జలారు పేట ,గొల్ల వీధి , అఫీషియల్ కాలనీ మూడవ లైన్,పిల్ల అప్పయ్య సేవ సంగం ఏరియా , బెల్లం వినాయక గుడి వీధి, వాడ బలిజ సంక్షేమ సేవ సంగం వీధుల్లో టీడీపీ దక్షిణ నియోజకవర్గం ఇంఛార్జి గండి బాబ్జీ అధ్వర్యంలో బాబుతో నేను డోర్ టూ డోర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నియోజకవర్గం వార్డ్ అధ్యక్షులు డోకర సీఎం రమణ,వార్డ్ తెలుగు యువత అధ్యక్షులు డోకర వెంకటేష్ , వార్డ్ మహిళ ప్రెసిడెంట్ రామ లక్ష్మి , 30వ వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు చింతపల్లి జోగ రాజూ,జనసేన వార్డ్ నాయకులు మణి కుమార్ ,యూనిట్ ఇంఛార్జిలు, వార్డ్ సీనియర్ నాయకులు, టీడీపీ, జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## చంద్రబాబు ఆరోగ్యపరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ చూపాలి



అవనిగడ్డ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ,ఆయనపై పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయా లని, అయనను వెంటనే విడుదల చేయాలని, ఆయన ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ... ఆయన ఆరోగ్యంకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ సైకో ముఖ్యమంత్రి, ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ.. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో అవనిగడ్డ ప్రధాన సెంటర్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు తెలియజేసి, డిమాండ్ చేసారు.

## చంద్రబాబు ఆరోగ్యానికి ఏమైనా అయితే రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుంది

- మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు




మైలవరం (చైతన్యరథం): టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆరోగ్యంతో జగన్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం కొండపల్లి మున్సిపాలిటీలో బాబుతో నేను రిలే నిరాహార దీక్షలు 29వ రోజు కొనసాగాయి. దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్ష చేపట్టిన వారికి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అభివృద్ధిలో చంద్రబాబును ఎదుర్కోలేక అక్రమ కేసులతో జైలు పాలు చేశారని అన్నారు. 73 ఏళ్ల వయసులో పెద్దాయన్ను ఇబ్బంది పెడతారా? అని ప్రశ్నించారు. జైలులో చంద్రబాబుకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా...ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వానిదే బాధ్యత! అని అన్నారు. ఉన్నతమైన పదవుల్లో ఉన్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తే ప్రజలు సహించరని, ఉద్దేశపూర్వకంగా, కావాలనే చంద్రబాబునాయుడు ఆరోగ్యాన్ని దెబ్బతీయటానికి ఈ ప్రయోగాలన్నీ చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు ఆరోగ్య పరిస్థితి ఆందోళనగా ఉందని, బాధ్యతగల ఆరోగ్యశాఖ మంత్రి అధికారులు చంద్రబాబు హెల్త్ బులిటెన్ చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇష్టారాజ్యంగా చంద్రబాబు నాయుడుపై స్టెరాయిడ్లు ఎందుకు ప్రయోగిస్తారు? ప్రైవేటు ఆసుపత్రికి వెంటనే తరలించాలి. వ్యక్తిగత డాక్టర్ను సంప్రదించాలి. ముఖ్యమంత్రి, డీజీపీ, జైలు అధికారులకు బాధ్యత లేదా ? తక్షణమే ప్రభుత్వం స్పందించాలి, లేనిపక్షంలో రోడ్డు ఎక్కుతాం ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధపడతామని దేవినేని ఉమా హెచ్చరించారు.

## జగ్గంపేటలో రెండో రోజు నవగ్రహ శాంతి హోమం నిర్వహించిన టౌన్ టీడీపీ అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు

- వైస్సార్సీపీ ప్రభుత్వం ప్రజా ఆగ్రహం చవి చూడక తప్పదు
- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట (చైతన్యరథం) : చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన తెలియజేస్తూ న్యాయ, ధర్మ పోరాటంతో పాటు భగవత్ సంకల్పం కూడా తోడుగా ఉందని, చంద్రబాబు అక్రమ కేసు నుండి బయటపడి కడిగిన ముత్యంలా బయటికి రావాలని, ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు కలగాలని కోరుతూ కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ తొమ్మిది రోజులపాటు నవగ్రహ శాంతిహోమం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా రెండో రోజు జగ్గంపేట టౌన్ టిడిపి అధ్యక్షుడు పాండ్రంగి రాంబాబు, సురేఖ దంపతుల ఆధ్వర్యంలో శాంతి హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ.. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ సర్వనాశనం అయిపోయిందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతో కష్టపడి తెచ్చిన పరిశ్రమలు రాష్ట్రం విడిచి వెళ్లిపోయాయని ఇతర రాష్ట్రాల ప్రజలు ఆంధ్రప్రదేశ్‌ను చూసి హేళన చేస్తున్నారని, సుమారు 10లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చేసిన జగన్ రెడ్డి యొక్క పరిపాలన మీద ప్రజలకు విరక్తి కలిగిందన్నారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వ అసమర్థ విధానాలను, దుర్మార్గాలను ప్రజల్లోకి తీసుకెళుతున్న చంద్రబాబునాయుడు పై కక్షపూరితంగా ఒక్క ఆధారం కూడా లేనటువంటి కేసులు పెట్టి బంధించారని నెహ్రూ అన్నారు. ఈ విషయాన్ని గ్రహించిన ప్రజలు జగన్మోహన్ రెడ్డి ని రేపు రాబోయే ఎన్నికల్లో చిత్తు చిత్తు గా ఓడించి శాశ్వతంగా ఇంటికి పంపించే ఆలోచనతో ఉన్నారని, జగన్ మోహన్ రెడ్డి కి ఇది ఆఖరి ఎలక్షన్ అన్నారు. తెలుగు ప్రజలు అందరికంటే మేధావులని రాష్ట్రంలో ఏం జరుగుతుందో జగన్మోహన్ రెడ్డి యొక్క పరిపాలన ఏమిటో అతను చేస్తున్నటువంటి దోపిడీని అతని చేస్తున్న అన్యాయాలను అక్రమాలను నిశితంగా పరిశీలిస్తున్నారని ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి అతనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని జ్యోతుల నెహ్రూ అన్నారు. త్వరలో చంద్రబాబు నాయుడు ఆ భగవంతుడు ఆశీస్సులతో నిండు పున్నమి చంద్రుడిలా కాంతులు విరజిమ్ముతూ ప్రజాక్షేత్రంలోకి రాబోతున్నాడని ఆ క్షణంలో వైఎస్ఆర్సిపి పార్టీ చరిత్ర పుటల్లో కలిసిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో కొత్త కొండబాబు, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ,(యల్లమిల్లి సీఎం) దాపర్తి సీతారామయ్య, కాకిలేటి రాయుడు, మంతెన హర్ష, కాసు తదితరులు పాల్గొన్నారు.

## పేదల స్వంత ఇంటి కల సాకారం చేయాలనే తపనే చంద్రబాబుది

- తాను ప్యాలెస్‌లలో విలాస జీవితం గడపాలని చంద్రబాబు అనుకోలేదు
- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్



విజయవాడ (చైతన్యరథం): ఒక్క సారి ఎంపీ అయి నాలుగు చోట్ల ప్యాలెస్ లు నిర్మించి, ఒక్క ఛాన్స్‌తో దేశంలోనే అత్యధిక ధనిక ముఖ్యమంత్రిగా నిలిచిన జగన్ మోహన్ రెడ్డి నీతి నిజాయితీల గురించి మాట్లాడటం హాస్యాస్పదమని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ అన్నారు. చంద్రబాబు మహిళా సాధికారత కోసం డ్వాక్రా సంఘాల రూపకల్పన చేసి, మెప్మా ద్వారా అనేక మహిళలకు స్వయం ఉపాధి కోసం శిక్షణ ఇస్తే, అదే డ్వాక్రా మహిళ సంఘాల అభయ హస్తం డబ్బులు కొట్టేసిన దొంగ ముఖ్యమంత్రి జగన్ అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు చొరవ, ఇమేజ్‌తో మైక్రోసాఫ్ట్, కియా, ఫాక్స్ కాన్, అశోక్ లేలాండ్, హీరో మోటార్స్, లులు గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ లాంటి ప్రపంచ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెట్టాయని గన్నే తెలిపారు. ఆర్థిక ఉగ్రవాది జగన్ పేరు చెబితేనే ఒక్క కంపెనీ రాష్ట్రం వైపు చూడకపోగా ఉన్న కంపెనీలే వేధింపులు భరించలేక పారిపోయాయన్నారు.

# హమ్మయ్య... తిరిగి వచ్చిన తొలి విమానం

## - ఇజ్రాయెల్ దేశంలో చిక్కుకుపోయిన భారతీయులను తీసుకొచ్చిన ఆపరేషన్ అజయ్




ఢిల్లీ: ఇజ్రాయెల్ దేశంలో చిక్కుకుపోయిన భారతీయ పౌరులను తిరిగి స్వదేశానికి తీసుకురావడానికి మొదటి చార్టర్ విమానం గురువారం రాత్రి టెల్ అవివ్ లోని బెన్ గురియన్ విమానాశ్రయం నుంచి బయలుదేరి శుక్రవారం ఉదయం ఢిల్లీవిమానాశ్రయంలో దిగింది. ఈ విమానంలో 212 మంది ఇండియన్స్ తిరిగి స్వదేశానికి వచ్చారు. వారికి కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఎయిర్ పోర్ట్ లో స్వాగతం పలికారు. ఇజ్రాయెల్-పాలస్తీనాల మధ్య యుద్ధ భయాల నేపథ్యంలో అక్కడ నివసిస్తున్న భారతీయులు తమను స్వదేశానికి తిరిగి తీసుకెళ్లాలని భారత ప్రభుత్వాన్ని కోరారు.
స్పందించిన ప్రభుత్వం.. ఆపరేషన్ అజయ్‌పేరుతో వారిని తిరిగి రప్పించే ప్రయత్నాలు ప్రారంభించింది. ఇజ్రాయెల్, గాజాల పరస్పర రాకెట్ల దాడులతో 2 వేల 500 మంది చనిపోయారు. 5 వేలకు పైగా గాయపడ్డారు. "మేము ఇజ్రాయెల్ లో ఇలాంటి పరిస్థితిని చూడటం ఇదే తొలిసారి. మమ్మల్ని తిరిగి తీసుకువచ్చినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు. యుద్ధ భయాలు త్వరగా తొలగిపోతాయని ఆశిస్తున్నాం. తద్వారా మేము అక్కడికి తిరిగి వెళ్ళగలం" అని ఓ ప్రయాణీకుడు తన అనుభవాన్ని షేర్ చేసుకున్నాడు. స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయులకు వీలుగా ఆపరేషన్ అజయ్‌ను ప్రారంభించినట్లు విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ బుధవారం ప్రకటించారు.

## ఘర్షణలతో ఎవ్వరికీ మేలు ఉండదు : ప్రధాని మోదీ



ఢిల్లీ: నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న వివాదాలు, ఘర్షణలతో ఎవరికీ మేలు ఉండదని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య జరుగుతోన్న భీకర యుద్ధం వేళ ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. శాంతి, సౌభ్రాతృత్వానికి ఇదే సమయమని... మానవ అవసరాలు తీర్చే విధానాలతో కలసికట్టుగా ముందుకు సాగాలని అందరికీ పిలుపునిచ్చారు. జీ20 పార్లమెంటరీ స్పీకర్ల సదస్సులో ప్రారంభోపన్యాసం మోదీ చేశారు. అంతర్జాతీయ విశ్వాసానికి ఉన్న అడ్డంకులను తొలగించుకోవాలన్నారు. ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య భీకర పోరు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దశాబ్దాల క్రితం (2001లో) భారత పార్లమెంటుపై జరిగిన దాడిని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

సీమాంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్... వేల మంది అమాయక పౌరుల ప్రాణాలను కోల్పోయిందన్నారు. ఉగ్రవాదం అనేది ఎంత పెద్ద సవాల్ అనే విషయాన్ని ప్రపంచం ఇప్పుడు గుర్తిస్తోందన్నారు. ఉగ్రవాదం ఎక్కడున్నా ఏ రూపంలో ఉన్నా అది మానవాళికి వ్యతిరేకమని స్పష్టం చేశారు. యావత్ ప్రపంచం ఉగ్రవాదంతో అతలాకుతలమైనప్పటికీ, దాని ఏకరూప నిర్వచనంపై మాత్రం ఇప్పటికీ ఒప్పందం జరగలేకపోవడం శోచనీయమన్నారు. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న ఘర్షణలు, వివాదాలతో ఎవ్వరికీ ప్రయోజనం ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మానవాళి ముందున్న సవాళ్లకు విభజన ప్రపంచం పరిష్కారం చూపదన్నారు.

## డార్విన్, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలను సవాల్ చేస్తూ పిల్..



### - తిరస్కరించిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : డార్విన్, ఐన్‌స్టీన్ సిద్ధాంతాలను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అయితే ఈ సిద్ధాంతాలు తప్పుగా ఉన్నాయని పిటిషనర్ భావిస్తే కోర్టు ఏం చేయగలదు? అని ధర్మాసనం ప్రశ్నించింది. మీరే సొంతంగా సిద్ధాంతాలు రూపొందించుకోవాలని సూచించింది. ఆ పిల్ ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు రాదని పేర్కొంటూ తిరస్కరించింది. ఐన్‌స్టీన్ సాపేక్షత సమీకరణ సిద్ధాంతం $E = mc^2$, మనిషి జీవన పరిణామానికి సంబంధిం చిన డార్విన్ సిద్ధాంతాన్ని సవాల్ చేస్తూ రాజ్‌కుమార్ అనే వ్యక్తి సుప్రీంకోర్టును ఆశ్రయిం చాడు. తాను స్కూల్, కాలేజీలో చదివిన ఈ సిద్ధాంతాలు తప్పని పిల్‌లో పేర్కొన్నాడు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిందని ఆరోపించాడు. డార్విన్ సిద్ధాంతాన్ని నమ్మి లక్షలాది మంది చనిపోయారని కోర్టుకు తెలిపాడు.

ఈ నేపథ్యంలో ఈ రెండు సిద్ధాంతాలు తప్పని నిరూపించేందుకు అనుమతించాలని సుప్రీంకోర్టును కోరాడు. న్యాయమూర్తులు సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియాతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిల్‌పై విచారణ జరిపింది. ఈ సిద్ధాంతాలు తప్పని భావిస్తే వాటిని మెరుగుపర్చాలని పిటిషనర్‌కు సూచించింది. ఇందులో కోర్టు ఏం చేస్తుందని ప్రశ్నించింది. 'సైన్స్ స్టూడెంట్‌ను, స్కూల్లో ఏదో చదివానని అంటున్నావు. ఇప్పుడు ఆ సిద్ధాంతాలు తప్పని అని అంటున్నావు. చాలా ఏళ్ల నాటి ఆ సిద్ధాంతాలు తప్పని అని నువ్వు నమ్మితే దానికి సర్వోన్నత న్యాయస్థానం ఏమి చేస్తుంది? ఆర్టికల్ 32 ప్రకారం మీ ప్రాథమిక హక్కుకు ఏం ఉల్లంఘన జరిగింది?' అని ప్రశ్నించింది. 'నువ్వు నీ సొంత థియరీని ప్రతిపాదించుకుని ప్రచారం చేసుకో' అని సూచిస్తూ ఆ పిల్‌ను కొట్టివేసింది.

## ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఉద్యోగ్ నగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని ప్లాస్టిక్ ఫ్యాక్టరీలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఫ్యాక్టరీలో మెల్లమెల్లగా రాజుకున్న మంటలు ఆ తర్వాత భారీగా ఎగిసి పడ్డాయి. ఫ్యాక్టరీ సిబ్బంది వెంటనే పోలీసులకు, ఫైర్ డిపార్టుమెంట్‌కు సమాచారం ఇచ్చారు.
వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది 26 ఫైరింజన్‌లతో మంటలను ఆర్పుతున్నారు. అయితే ఈ ప్రమాదంలో ఆస్తి నష్టమే తప్ప ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

# నేడు ఆకాశంలో రింగ్ ఆఫ్ ఫైర్..

### - ఉంగరం ఆకృతిలో సూర్య వలయం



న్యూఢిల్లీ: ఈ నెల 14న ఏర్పడుతున్న సంపూర్ణ సూర్యగ్రహణానికి ఓ ప్రత్యేకత ఉంది. సూర్యగ్రహణం సమయంలో అత్యంత అరుదుగా ఏర్పడే 'రింగ్ ఆఫ్ ఫైర్' (ఉంగరం ఆకృతిలో సూర్య వలయం) ఆకాశంలో ఆవిష్కృతం కాబోతున్నది. ఇది అమెరికా, మెక్సికో సహా దక్షిణ, మధ్య అమెరికాలోని పలు దేశాల్లో మాత్రమే కనపడనున్నది. ఈ దేశాల్లో 'రింగ్ ఆఫ్ ఫైర్' చివరిసారి 2012లో కనిపించగా, మళ్లీ ఇప్పుడు చూడబోతున్నారు.

దీని తర్వాత 2046 వరకు 'రింగ్ ఆఫ్ ఫైర్' కనిపించదని సైంటిస్టులు చెబుతున్నారు. కాగా ఈసారి సూర్యగ్రహణం భారత్ సహా అనేక దేశాల్లో కనిపించటం లేదు. 'సూర్యగ్రహణం వేళ ఏర్పడే అద్భుతమైన వలయం చూసే అవకాశం అరుదుగా వస్తుంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి' అని నాసా సైంటిస్టు పెగ్ లూస్ అన్నారు. ఆ రోజు మధ్యాహ్నం 4.30 గంటలకు అంతరిక్షంలో సంభవించే అరుదైన దృశ్యాన్ని నాసా ప్రత్యక్ష ప్రసారం చేయనున్నది.

## ఢిల్లీలో హై అలర్ట్



న్యూఢిల్లీ : ఇజ్రాయెల్, మిలిటెంట్ గ్రూప్ హమాస్ మధ్య ఉద్రిక్తతలు పెచ్చుమీరడంతో శుక్రవారం ప్రార్థనల సందర్భంగా దేశ రాజధానిలో అలజడులు రేగే అవకాశం ఉందని నిఘా వర్గాల సమాచారంతో ఢిల్లీలో హై అలర్ట్ ప్రకటించారు. ప్రార్థనల అనంతరం ఎలాంటి ఘర్షణలు చెలరేగకుండా నిరోధించేందుకు సమస్యాత్మక ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో పోలీస్ బలగాలను మోహరించారు. మరికొన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలనూ భద్రతా సంస్థలు అప్రమత్తం చేశాయి. ఇజ్రాయెల్ దౌత్యవేత్తలు, సిబ్బంది, టూరిస్టులకు భద్రతను పెంచాలని మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, గోవా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులను అలర్ట్ చేశారు. ఇజ్రాయెల్‌లో హింస ప్రజ్వరిల్లడంతో యూదులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ సహా పలు దేశాలు భద్రతను కట్టుదిట్టం చేశాయి. మరోవైపు ఆపరేషన్ అజయ్‌లో భాగంగా ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలిస్తున్న తొలి విమానం భారత్‌లో శుక్రవారం ల్యాండయింది. ఈ విమానంలో ఇజ్రాయెల్ నుంచి తరలివచ్చిన 211 మంది భారతీయులు స్వదేశంలో అడుగుపెట్టారు. ఇక ఇజ్రాయెల్, హమాస్ మిలిటెంట్ల మధ్య అయిదు రోజులుగా సాగుతున్న భీకరదాడుల్లో ఇప్పటివరకూ 3,000 మందికిపైగా మరణించారు.

## బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయానికి ముకేశ్ అంబానీ 5 కోట్ల విరాళం

న్యూఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ ఉత్తరాఖండ్‌లోని చమోలీ జిల్లాలో ఉన్న బద్రీనాథ్ దేవాలయంలో, రుద్ర ప్రయాగ్ జిల్లాలోని కేదార్‌నాథ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బద్రీనాథ్-కేదార్‌నాథ్ దేవాలయాల కమిటీ చైర్మన్, బీజేపీ నేత అజేంద్ర అజయ్, ఈ కమిటీ ఉపాధ్యక్షుడు కిషోర్ పవార్ ఆయనను కలిశారు.

ముకేశ్ తమ కమిటీకి రూ.5 కోట్లు విరాళం ప్రకటించారని అజేంద్ర తెలిపారు. తమ కమిటీ ప్రతిపాదించిన కొన్ని ప్రాజెక్టుల గురించి ఆయనకు వివరించామని, వీటికి సాధ్యమైనంత సహాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారని చెప్పారు.



# యుద్ధం మరింత విస్తరించే అవకాశం

## ఇజ్రాయెల్‌కు ఇరాన్ హెచ్చరికలు

టెహ్రాన్: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను కొనసాగిస్తే యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశముందని ఇరాన్ హెచ్చరించింది. ఎప్పటినుండో హమాస్‌కు మద్దతుదారుడిగా ఉన్న ఇరాన్ వారికి పరోక్షంగా ఆయుధ సహకారం అందిస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. అయితే గాజా నుండి మాత్రమే కాక ఇజ్రాయెల్‌పై లెబనాన్, సిరియా వైపుల నుంచి కూడా దాడులు ప్రారంభమయ్యాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ సమర్ధవంతంగా తిప్పికొడుతోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ఇరాన్ విదేశీ వ్యవహారాల మంత్రి హుస్సేన్ గురువారం లెబనాన్ రాజధాని బీరూట్‌లో హమాస్, పాలస్తీనా ఇస్లామిక్, లెబనాన్ నేతలను కలిశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయెల్ ఈవిధమైన దాడిని కొనసాగిస్తే యుద్ధం మరింత తీవ్రమయ్యే అవకాశముందని హెచ్చరించారు. ఇప్పటికే లెబనాన్, సిరియా వైపుల నుండి ఇజ్రాయెల్‌పై దాడులు జరుగుతున్నాయని, ఇంకా మరిన్ని వైపుల నుండి దాడులు జరిగే అవకాశముందని పేర్కొన్నారు. ఇజ్రాయెల్‌కు ఇతర సరిహద్దుల నుండి



కూడా ప్రమాదం పొంచి ఉందని, వివిధ దేశాలకు చెందిన ప్రతినిధులు ఇప్పటికే దీనిపై ఇరాన్ వద్ద అనుమానాలు వ్యక్తం చేశారని తెలిపారు. ఇజ్రాయెల్‌పై దాడిలో తమకు ఇరాన్ మద్దతు ఉందని హమాస్ ప్రకటించగా దాన్ని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేని ఖండించారు. కాగా ప్రస్తుతం విదేశాంగ మంత్రి వ్యాఖ్యలు వివాదస్పదమయ్యాయి.

హమాస్‌పై పోరులో ఇజ్రాయెల్‌కు అన్ని విధాల తోడుంటామని అమెరికా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇజ్రాయెలు అవసరమైన ఆయుధాలు, సైనిక సహాయాన్ని కూడా అందించనున్నట్లు అమెరికా ఇప్పటికే పేర్కొంది. ఇందుకు సంబంధించి తొలి బ్యాచ్ మందుగుండు సామగ్రి ఇజ్రాయెల్‌కు చేరుకుంది. మరోవైపు గాజాలోని 750 హమాస్ స్థావరాలను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ తెలిపింది. ఇరువైపులా దాడుల్లో ఇప్పటి వరకు 2.800 మంది మరణించినట్లు సమాచారం.

# వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డుకు నీరజ్ చోప్రా ఎంపిక

ప్రఖ్యాత భారతీయ జావెలిన్ త్రో ఛాంపియన్ నీరజ్ చోప్రా 2023 వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు నామినేషన్ అందుకున్నారు .ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ అథ్లెటిక్స్ నిపుణుల ప్యానెల్ వివిధ అంతర్జాతీయ ఈవెంట్లలో వారి అసాధారణ ప్రదర్శనల ఆధారంగా ఈ గౌరవానికి నామినీలను ఎంపిక చేసింది.

ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన నీరజ్ చోప్రా.. ఇప్పుడు మరో రికార్డు సృష్టించేందుకు సిద్ధమయ్యాడు. ఈసారి ప్రపంచ వ్యాప్తంగా 11 మంది క్రీడాకారులు వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ద ఇయర్ అవార్డుకు ఎంపికయ్యారు. డిసెంబర్ 11న వరల్డ్ అథ్లెటిక్స్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో విజేత పేరు ప్రకటిస్తారు. 25 ఏళ్ల నీరజ్ ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన తొలి భారతీయ క్రీడాకారుడిగా రికార్డు క్రియేట్ చేశాడు. అగస్టులో హంగేరీలోని బుడాపెస్ట్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో కూడా నీరజ్ బంగారు



పతకాన్ని గెలుచుకున్నాడు. అదే సమయంలో, అదే నెలలో, నీరజ్ చోప్రా 19వ ఆసియా క్రీడలలో బంగారు పతకాన్ని గెలుచుకున్నాడు. నీరజ్ 88.88 మీటర్ల దూరాన్ని అధిగమించి స్వర్ణం సాధించాడు. నీరజ్ చోప్రా గత ఆసియా క్రీడల్లో కూడా స్వర్ణ పతకాన్ని సాధించాడు.

వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు కోసం ఎంపిక ప్రక్రియలో, అభిమానులు వరల్డ్ అథ్లెటిక్స్ సోషల్ మీడియా ఛానెల్ ద్వారా ఆన్‌లైన్ లో ఓటు వేసే అవకాశం ఉంటుంది, మొత్తం ఓట్లలో వారి ఓట్లు 25% ఉన్నాయి. ప్రపంచ అథ్లెటిక్స్ కౌన్సిల్, ప్రపంచ అథ్లెటిక్స్ కుటుంబ సభ్యులు ఇమెయిల్ ద్వారా తమ ఓట్లను వేస్తారు.

కౌన్సిల్ యొక్క ఓట్లు 50% వెయిటేజీని కలిగి ఉంటాయి మరియు ప్రపంచ అథ్లెటిక్స్ కుటుంబం యొక్క ఓట్లు మిగిలిన 25%ని కలిగి ఉంటాయి. వరల్డ్ అథ్లెట్ ఆఫ్ ది ఇయర్ 2023 అవార్డు గ్రహీతను డిసెంబర్ 11 న వరల్డ్ అథ్లెటిక్స్ సోషల్ మీడియా ప్లాట్ఫారమ్ల ద్వారా అధికారికంగా ఆవిష్కరించనున్నారు.

కాగా నీరజ్ చోప్రా ఇటీవల లారస్ అంబాసిడర్‌గా ఎంపికయ్యారు. లారెస్ అనేది యువకుల జీవితాలను మెరుగుపరచడానికి పని చేసే గ్లోబల్ స్పోర్ట్స్ ఆధారిత స్వచ్ఛంద సంస్థ. లారస్ అంబాసిడర్‌గా నియమితులైన రెండో భారతీయుడి నీరజ్ చోప్రా గుర్తింపు సాధించారు. గతంలో మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్‌ను 2017లో లారస్ అంబాసిడర్‌గా నియమించారు.

# ఆఫ్ఘనిస్తాన్లో 4.6 తీవ్రతతో మరోసారి భూకంపం

- వారంలో 10సార్లు భూకంపాలు
- 50 కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించింది
- ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు

ఆఫ్ఘనిస్థాన్లో శుక్రవారం మరోసారి భూకంపం సంభవించింది. ఆఫ్ఘనిస్థాన్‌లో అక్టోబర్ 7న ఆరుసార్లు, అక్టోబర్ 9న రెండుసార్లు భూకంపాలు సంభవించాయి. ఇక్కడితో ఆగలేదు. అక్టోబర్ 11, 13 తేదీల్లో కూడా ఇక్కడ భూకంపం విధ్వంసం సృష్టించింది. శనివారం నుండి శుక్రవారం వరకు ఇక్కడ సంభవించిన భూకంపంలో 2000 మందికి పైగా మరణించారు. 6.3 తీవ్రతతో సంభవించిన భూకంపం కారణంగా పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లో మరణించిన వారిలో 90 శాతం మంది మహిళలు, పిల్లలు ఉన్నారు. హెరాత్ ప్రావిన్స్‌లో సంభవించిన భూకంపంలో అన్ని వయసుల వారు కలిపి మొత్తం 2 వేల మంది మరణించారని తాలిబాన్ తెలిపింది. పశ్చిమ ఆఫ్ఘనిస్తాన్‌లోని హెరాత్‌కు వాయువ్యంగా 40 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు సమాచారం. భూకంపానికి కేంద్రంగా ఉన్న




దగ్గరగా ఉన్న ప్రాంతంలో 1294 మంది మరణించారు. 1688 మంది గాయపడ్డారు. ఇక్కడ దాదాపు అన్ని ఇళ్లు దెబ్బతిన్నాయి.

ఆఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన భూకంప మృతుల్లో 90 శాతం మంది మహిళలు, చిన్నారులే. భూకంపంలో ఎక్కువ మంది మహిళలు ఎందుకు చనిపోయారనే దానిపై ఐక్యరాజ్యసమితి వివరణ ఇచ్చింది. ఇక్కడ నుండి ఎక్కువ మంది పురుషులు పని కోసం ఇరాన్‌కు వెళతారు. పగటిపూట మహిళలు ఇంటి పనులు, పిల్లల సంరక్షణలో బిజీగా ఉంటారు. ఇక్కడ భూకంపం వచ్చినప్పుడు వారు చిక్కుకుపోయే ప్రమాదం ఉంది. బుధవారం 6.3 తీవ్రతతో వచ్చిన రెండవ భూకంపం మొత్తం గ్రామాలను నాశనం చేసింది. అలాంటి శక్తికి తట్టుకోలేక వందలాది మట్టి ఇటుక ఇళ్లు ధ్వంసమయ్యాయి. పాఠశాలలు, క్లినిక్‌లు, ఇతర సౌకర్యాలు కూడా ధ్వంసమయ్యాయి.

# 11లక్షల మంది గాజా వీడాలంటూ ఇజ్రాయెల్ సైన్యం ఆదేశాలు

హమాస్‌పై యుద్ధం ఏడో రోజుకు చేరుకోగా, ఇజ్రాయెల్ భూ యుద్ధానికి సిద్ధమైంది. ఇదిలా ఉండగా, ఉత్తర గాజాలో నివసిస్తున్న లక్షలాది మంది ప్రజలను, అక్కడి ఐరాస అధికారులను 24 గంటల్లోగా గాజా దక్షిణ భాగానికి తరలించాలని ఇజ్రాయెల్ సైన్యం ఆదేశాలు జారీ చేసింది. ఈ ప్రాంతంలో దాదాపు 11 లక్షల మంది నివసిస్తున్నారు.

ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరింది. హమాస్ మొదలుపెట్టిన యుద్ధానికి తాము ముగింపు పలుకుతామని ఇటీవలే ఇజ్రాయెల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గాజాపై బాంబుల వర్షం కురిపిస్తోంది ఇజ్రాయెల్. గాజాను మట్టికరిపించాలని ప్రయత్నిస్తున్న ఈ దేశం.. అష్టదిగ్బంధనం చేసి వైమానిక దాడులతో విరుచుకుపడుతోంది. ఇక తాజాగా భూతల దాడులకు కూడా రెడీ అవుతోంది.

హమాస్ మిలిటెంట్ సంస్థలో ఏ ఒక్కర్నీ వదలబోమని శపథం చేసిన ఇజ్రాయెల్.. గాజాను తుడిచిపెట్టాలనే యోచనలో ఉంది. ఈ నేపథ్యంలో 24 గంటల్లో గాజాను ఖాళీ చేసి వెళ్లాలని అక్కడి పౌరులను హెచ్చరించింది.



ఇప్పటికే భారీ సంఖ్యలో సరిహద్దుల్లో యుద్ధ ట్యాంకులు, సైనికులను మోహరించిన ఇజ్రాయెల్.. 24 గంటల్లోగా ఉత్తరగాజాలో ఉన్న 11 లక్షల మంది ప్రజలు ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ఐక్య రాజ్య సమితికి కూడా ఇజ్రాయెల్ సమాచారం ఇచ్చింది. అయితే ఉత్తర గాజాలో నివాసం ఉంటున్న 11 లక్షల మంది ఖాళీ చేయడం అసాధ్యమని.. అది వినాశకరమైన మానవతా సంక్షోభానికి దారి తీస్తుందని ఐరాస అధికార ప్రతినిధి స్టెఫాన్ దుజారిక్ హెచ్చరించారు.

# ఇక ఒలింపిక్స్‌లో క్రికెట్

### - లాస్‌ఏంజెల్ గేమ్స్ నుండి ప్రారంభం




న్యూఢిల్లీ: ఎన్నాళ్ల నుండో ఎదురుచూస్తున్న క్రికెట్ అభిమానుల కల నిజమయ్యింది. ఇక నుండి ఒలింపిక్స్‌లోనూ క్రికెట్ భాగం కానుంది. 2028లో జరగబోయే లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో కొత్తగా క్రికెట్‌ను కూడా ప్రవేశపెట్టాలని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ నిర్ణయించింది. ఈమేరకు శుక్రవారం ఆమోదముద్ర వేసింది. బేస్‌బాల్, ఫ్లాగ్ ఫుట్‌బాల్, స్క్వాష్, లక్రోస్‌లతోపాటు కొత్తగా క్రికెట్‌ను కూడా చేర్చాలని లాస్‌ఏంజెల్స్ గేమ్స్ కమిటీ ప్రతిపాదించగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ ఆమోదించినట్లు ఆ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్ తెలిపారు. ఇటీవల ముగిసిన ఆసియా క్రీడల్లోనూ తొలిసారిగా క్రికెట్‌ను ప్రవేశపెట్టగా పురుషుల, మహిళల రెండు విభాగాల్లోనూ భారత్ పసిడి పతకాలను సొంతం చేసుకున్న సంగతి విదితమే.

# ఇజ్రాయెల్ దౌత్యవేత్తపై చైనాలో దాడి..



ఇజ్రాయెల్ దౌత్యవేత్తపై చైనాలో దాడి జరిగిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజధాని బీజింగ్‌లో ఇజ్రాయెల్ దౌత్య సిబ్బందిని కత్తితో పొడిచారు. గాయపడిన ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. తమ దౌత్య ప్రతినిధి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని ఇజ్రాయెల్ తెలిపింది. అయితే ఈ దాడికి కారణం ఏమిటన్నది తెలియలేదని పేర్కొంది. అలాగే కత్తి దాడికి ఎవరూ బాధ్యత వహించలేదని చెప్పింది. బీజింగ్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయంలో కాకుండా మరోచోట ఈ సంఘటన జరిగినట్లు వెల్లడించింది.


చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై
కుటుంబసభ్యులు
ఆందోళన
అపరిశుభ్రమైన జైల్లో
నిర్బంధించటం విచారకరం
5 కిలోలు బరువు తగ్గిన చంద్రబాబు
ఇంకో 2 కిలోలు తగ్గితే కిడ్నీలకు ప్రమాదం
చంద్రబాబుకు సకాలంలో వైద్యం
అందడం లేదని ఆవేదన